teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 142 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 15 నవంబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹ 5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## ఈ నెల 19న పీఎం కిసాన్ విడతను విడుదల చేయనున్న ప్రధాని

21వ విడతతో 3.7 లక్షల కోట్ల ప్రత్యక్ష బదిలీలు పూర్తి

మహిళా రైతులకు 25 శాతానికి పైగా ప్రయోజనాలు

24/7 సహాయం కోసం ఏఐ ఆధారిత కిసాన్ ఇమిత్ర చాట్‌బాట్



### చివరి మూడు రోజుల్లో ఏం జరిగిందో

## ప్రజలకు తెలుసు

### బీఆర్ఎస్‌నే ప్రత్యామ్నాయం అని ఈ ఎన్నికతో స్పష్టమైంది

- దేశంలో కాంగ్రెస్ నామరూపాలు లేకుండా పోతుంది
- బీహార్ ఫలితాలను ఉదహరించిన కేటీఆర్
- ఓటర్లకు, మాగంటి సునీతకు కేటీఆర్ కృతజ్ఞతలు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలపై కేటీఆర్ వ్యాఖ్యలు



హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి ఓటేసిన ప్రతి ఓటరుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం నందినగర్‌లోని ఆయన నివాసంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ మాగంటి సునీత చివరి వరకు పోరాటం చేశారని కొనియాడారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి స్పెషల్ థాంక్స్

మిగతా 2 లో



# బాలికల కోసం స్నేహ

## రాష్ట్రంలో స్నేహ సంఘాల ఏర్పాటు



బాలికల సమస్యల పరిష్కారమే లక్ష్యం

రాష్ట్రంలో 6,138 కిశోర బాలికల సంఘాలు: మంత్రి సీతక్క



రాష్ట్రంలోని బాలికల పలు రకాల సమస్యలను పరిష్కారం చేయడానికి రాష్ట్రంలో నూతనంగా నేహా సంఘాల ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు.




## వృక్షమాత సాలుమరద తిమ్మక్క మృతి

సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విచారం

పర్యావరణ పరిరక్షణకు తిమ్మక్క సేవలు చిరస్మరణీయం

తిమ్మక్క సేవలను గుర్తుచేసిన సీఎం

.. వివరాలు 2లో



## అభివృద్ధికే బిహార్ ప్రజల పట్టం

బిహార్ ఎన్నికల విజయంపై ప్రధాని మోదీ స్పందన

ఎన్డీయే కూటమికి చారిత్రక విజయం - ప్రధాని మోదీ

.. వివరాలు 2లో

## పోలీస్ శాఖలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

### నవంబర్ 17 నుండి డిసెంబర్ 15 వరకు దరఖాస్తులు

హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర నిరుద్యోగులకు తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు శుభవార్త చెప్పింది. శుక్రవారం 60 ఉద్యోగాలకు నోటిఫికేషన్

మిగతా 2 లో




## కర్మ హిట్స్ బ్యాక్

జూబ్లీహిల్స్ ఫలితంపై కవిత ఆసక్తికర ట్వీట్

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కవిత ట్వీట్

2




### రాజమౌళి-మహేశ్ బాబు

## గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్

అభిమానులకు సూపర్ స్టార్ కీలక విజ్ఞప్తి

2





### సైనిక దళాల ర్యాంకింగ్స్ విడుదల చేసిన

## గ్లోబల్ ఫైర్ పవర్

ప్రపంచ వ్యాప్తంగా నాలుగో స్థానంలో భారత్

న్యూ ఢిల్లీ, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): ప్రపంచ వ్యాప్తంగా కొన్ని దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అత్యంత శక్తివంతమైన సైనిక దళాల తాజా ర్యాంకింగ్స్‌ను గ్లోబల్ ఫైర్ పవర్ వెల్లడించింది. ఈ ర్యాంకింగ్స్‌లో యునైటెడ్

మిగతా 2 లో

## తెలంగాణ కేబినెట్ సమావేశం ఖరారు

జూబ్లీహిల్స్ జోష్‌తో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం

నవంబర్ 17న మంత్రిమండలి భేటీ

సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన



04





### జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో

## కాంగ్రెస్ జయభేరి

- నవీన్ యాదవ్ ఘన విజయం: 24,729 ఓట్ల మెజార్టీ
- రెండో స్థానంలో బీఆర్ఎస్, బీజేపీ డిపాజిట్ గల్లంతు
- అధికారికంగా ప్రకటించిన ఈసీ

హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలిచినట్లు ఈసీ అధికారికంగా ప్రకటించింది. 24,729 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయదుందుభి మోగించారు. ఈ ఉపఎన్నికలో బీఆర్ఎస్ రెండో స్థానంతో సరిపెట్టుకోగా బీజేపీ డిపాజిట్ గల్లంతయింది.



### ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే

## కాంగ్రెస్ గెలిచింది

జీహెచ్ఎంసీ మేయర్ పదవి గెలుచుకోవడమే మా లక్ష్యం

జూబ్లీహిల్స్ ఓటమిపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

05

## హైదరాబాద్‌లో అరైవ్.. అలైవ్ కార్యక్రమం

- రోడ్డు భద్రతపై భారీ అవగాహన సదస్సు
- రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కార్యక్రమం
- తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి



05

## ప్రభుత్వంపై బాధ్యత పెరిగింది

- హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరుగుతోంది
- బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం మానుకోవాలి
- జూబ్లీహిల్స్ ఉపఎన్నికల విజయంపై సీఎం స్పందన



02

# బాలికల కోసం స్నేహ



హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని బాలికల పలు రకాల సమస్యలను పరిష్కారం చేయడానికి రాష్ట్రంలో నూతనంగా నేహా సంఘాల ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం హైదరాబాదులోని ప్రజాభవన్‌లో సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్ కలసి స్నేహ సంఘాలను లాంఛనంగా మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాల తరహాలోనే స్నేహ సంఘాలు పనిచేస్తాయని, 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయసు గల వారితో కిశోర బాలికల కోసం స్నేహ సంఘాలు పనిచేస్తాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 19 లక్షల 13 వేల మంది కిషోర బాలికలు ఉన్నారని, కిశోర బాలికల్లో ఆరోగ్య అవగాహన, మానసిక ఆరోగ్యం, రుతుక్రమ సమయంలో శుభ్రత పై శిక్షణలు, అనిమియా తగ్గింపు, సరైన పోషకాహారంపై ప్రోత్సాహం, సైబర్ భద్రత, ఆన్లైన్ దుర్వినియోగాల నివారణ, స్కిల్ ట్రైనింగ్, కెరీర్ మేళాలు, ఆర్థిక స్వావలంబన కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తారని అన్నారు. ప్రతి యువతి సురక్షితంగా, ఆరోగ్యవంతంగా, ఆత్మవిశ్వాసంతో సమాజానికి నాయకురాలిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా స్నేహ సంఘాలు పనిచేస్తాయని, రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల 615 మందితో 6138 కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ప్రతి కిశోర బాలికను స్నేహ సంఘంలో చేర్పించడమే లక్ష్యంగా పనిచేయాలనీ మంత్రి సూచించారు.

## వృక్షమాత సాలు మరద తిమ్మక్క మృతి



హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): ప్రఖ్యాత పర్యావరణవేత్త, వృక్షమాత, పద్మశ్రీ సాలుమరద తిమ్మక్క(114) మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితం చేసి వేలాది మొక్కలను నాటి, దేశవ్యాప్తంగా చెట్ల పెంపకం ఉద్యమానికి అలుపెరగని సేవలు అందించిన తిమ్మక్కను సమాజం ఎప్పటికీ మరిచిపోలేదని సీఎం పేర్కొన్నారు. తిమ్మక్క నిస్వార్థ సేవలు పర్యావరణ పరిరక్షణకు మాత్రమే కాకుండా, అటవీ సంపదను పెంపొందించడానికి దేశంలోని అనేక మందికి స్ఫూర్తిగా నిలిచాయని ఆయన గుర్తుచేశారు. చెట్ల నాటకం మాత్రమే కాకుండా అనేక సామాజిక కార్యక్రమాల్లో కూడా ఆమె చురుకుగా పాల్గొన్నారని చెప్పారు. తిమ్మక్క ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులు, అభిమానులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి తిమ్మక్కకు నివాళులు అర్పిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.

## కర్మ హిట్స్ బ్యాక్



హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై నవీన్ యాదవ్ 24,729 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఉత్కంఠ భరితంగా సాగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కౌటింగ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత ఓటమి పాలయ్యారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. కర్మ హిట్స్ బ్యాక్ (కర్మ ఎవరినీ వదిలిపెట్టదు) అంటూ రాసుకొచ్చారు. మరోవైపు దండం పెట్టే ఎమోజీలు పెట్టారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాల అనంతరం ఆమె ఇలా ట్వీట్ చేయడం సంచలనంగా మారింది. తనను పార్టీ నుంచి అవమానించి బయటకు పంపినందుకే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం తర్వాత కల్వకుంట్ల కవిత కర్మ హిట్స్ బ్యాక్ అని ట్వీట్ చేశారని సోషల్ మీడియాలో చర్చానీయాంశంగా మారింది. ప్రస్తుతం కవిత ట్వీట్ వైరల్ అవుతోంది. తన ట్వీట్‌పై కామెంట్ల మోత మోగుతోంది. ఆమెకు చాలా మంది సపోర్ట్‌గా కామెంట్స్ చేస్తున్నారు. కవితక్కతో ఏమి కాదు అని హేళన చేసిన వారికి ఈ ఫలితం చెంపపెట్టు అని తన అభిమానులు కామెంట్స్ చేశారు. ఈ ట్వీట్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోసం వేసినట్లు ఉందని చాలా మంది నెటిజన్లు సెటైర్లు వేశారు. మీరు 5 నెలలు జైల్లో ఉంటే దాదాపు ప్రతీ రోజు బాధ పడ్డాం కానీ మీ నుండి ఇలాంటి ట్వీట్ రావడం బాధాకరం అని బీఆర్ఎస్ అభిమాని ట్వీట్ హైలెట్‌గా నిలిచింది.

## రాజమౌళి-మహేశ్ బాబు గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్

హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్లో తెరకెక్కుతోన్న సినిమా గ్లోబ్ ట్రోటర్. మహేష్ బాబుకు ఇది 29వ సినిమా కాగా ఇదొక యాక్షన్ ఎంటర్టైనర్ అని చెప్పకనే చెప్పేశారు. ఈ సినిమాకు సంబంధించిన మొదటి ఈవెంట్ ను ఈరోజు సాయంత్రం రామోజీ ఫిలిం సిటీలో నిర్వహించనున్నారు. ఈ క్రమంలో మహేశ్ తన అభిమానులకు కీలక రిక్వెస్ట్ చేశారు. దయచేసి పాస్ పోర్టులు (ఈవెంట్ పాస్) ఉంటేనే ఈ ఈవెంట్ కు రావాలని, పాస్ లు లేకుండా వచ్చి ఇబ్బందులు పడొద్దని సూచించారు. అలాగే రామోజీ ఫిలిం సిటీ మెయిన్ గేట్ క్లోజ్ చేసి ఉంటుందని, పాస్ మీద ఉన్న క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే గూగుల్ మ్యాప్ వస్తుందని, దానిప్రకారం బ్యాక్ గేట్ నుంచి లోపలికి రావాలని తెలిపారు. ఈ ఈవెంట్ కు పోలీసులు చాలా స్ట్రిక్ట్ రూల్స్ పెట్టారని, వారికి సహకరించాలని కోరారు. అలాగే వీలైనంత తక్కువ ట్రాన్స్ పోర్ట్ వాడాలని సూచించారు. సేఫ్ గా వచ్చి సేఫ్ గా వెళ్లండి నేటి ఈవెంట్ లో కలుద్దామంటూ మహేశ్ ఓ వీడియో రిలీజ్ చేశారు. కాగా సాయంత్రం జరిగే ఈ ఈవెంట్లో మహేశ్ లుక్, టైటిల్ తో పాటు గ్లింప్స్ ను రిలీజ్ చేయనున్నారు.

## సైనిక దళాల ర్యాంకింగ్స్ విడుదల చేసిన గ్లోబల్ ఫైర్ పవర్




మొదటి పేజీ తరువాయి

స్టేట్స్ అగ్రస్థానంలో ఉండగా, భారత్ సైనిక బలం పరంగా ప్రపంచంలో నాలుగో స్థానంలో నిలిచింది. నివేదికల ప్రకారం గ్లోబల్ ఫైర్ పవర్ ఈ సంవత్సరం 145 దేశాల సాయుధ దళాలను వారి వనరులు, యుద్ధ పరికరాల ఆధారంగా అంచనా వేసింది. దళాల బలం, ఆర్థిక స్థితి, వనరులతో సహా 60కి పైగా ప్రమాణాలను లెక్కించి, ఆయా దేశాల మిలిటరీలను పోల్చి ర్యాంకింగ్‌ను కేటాయించింది. ఈ ర్యాంకింగ్‌లో దేశాల అణు సామర్థ్యాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు.

**టాప్ 10 అత్యంత శక్తివంతమైన మిలిటరీ దేశాలు**

1. యునైటెడ్ స్టేట్స్ (USA)-1వ ర్యాంకు
పవర్ ఇండెక్స్ స్కోరు: 0.0744
ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సైన్యంగా ర్యాంక్ పొందింది. 2024 లో 873 బిలియన్ డాలర్లు దాటిన ప్రపంచంలోనే అతిపెద్ద రక్షణ బడ్జెట్‌ను కలిగి ఉంది.
2. రష్యా-2వ స్థానం
పవర్ ఇండెక్స్ స్కోరు: 0.0788
విస్తారమైన అణ్వాయుధాలు కలిగి ఉంది. విమానాలు, హెలికాప్టర్లు, ట్యాంకుల పరంగా ఇది రెండో స్థానంలో ఉంది.
3. చైనా: 3వ స్థానం
పవర్ ఇండెక్స్ స్కోరు: 0.0788
పవర్ ఇండెక్స్‌లో రష్యాకు సమానంగా ది.
4. భారతదేశం: 4వ స్థానం
పవర్ ఇండెక్స్ స్కోరు: 0.1184
సైనిక బలం పరంగా ప్రపంచవ్యాప్తంగా నాలుగో స్థానంలో ఉంది.
5. దక్షిణ కొరియా: 5వ స్థానం
పవర్ ఇండెక్స్ స్కోరు: 0.1656
6. యునైటెడ్ కింగ్‌డమ్ (%ఖఖ%): 6వ స్థానం
పవర్ ఇండెక్స్ స్కోరు: 0.1785
7. ఫ్రాన్స్: 7వ స్థానం
పవర్ ఇండెక్స్ స్కోరు: 0.1878
8. జపాన్: 8వ స్థానం
పవర్ ఇండెక్స్ స్కోరు: 0.1839
9. టర్కీ: 9వ స్థానం
పవర్ ఇండెక్స్ స్కోరు: 0.1902
ఫ్రిగేట్ నౌకాదళాలు, హెలికాప్టర్లు, నావికాదళ కార్వెట్లు, జలాంతర్గాములు వంటివి అధికంగా ఉన్నాయి.
10. ఇటలీ: 10వ స్థానం
పవర్ ఇండెక్స్ స్కోరు: 0.2164

## అభివృద్ధికే బిహార్ ప్రజల పట్టం



న్యూ ఢిల్లీ, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి భారీ మెజార్టీ రావడంపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. బిహార్ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని ట్వీట్ లో పేర్కొన్నారు. సుపరిపాలన, అభివృద్ధి, ప్రజానుకూల స్ఫూర్తి, సామాజిక న్యాయం గెలిచాయన్నారు. 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేకు చారిత్రాత్మక విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ తీర్పు ప్రజలకు మరింత సేవ చేయడానికి, బిహార్ ను మరింత అభివృద్ధి చేయడానికి కొత్త బలాన్నిస్తుందని ట్వీట్ లో పేర్కొన్నారు. రాబోయే కాలంలో బిహార్ పురోగతి, మౌలిక సదుపాయాలు అందించేందుకు, అక్కడి సంస్కృతిని కాపాడేందుకు మరింత కృషి చేస్తామన్నారు. రాష్ట్ర యువశక్తి, నారీశక్తికి జీవితం సమృద్ధిగా గడిపేందుకు కావలసిన అవకాశాలను సృష్టిస్తామన్నారు. ఎన్డీయే ట్రాక్ రికార్డ్, రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలన్న దార్శనికత ఆధారంగా ప్రజలు తమకు ఓటు వేశారని ప్రధాని తెలిపారు. ఈ ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేసిన సీఎం నితీష్ కుమార్, ఎన్డీయే కూటమి సభ్యులు చిరాగ్ పాశ్వాన్, జితన్ రామ్ మాంఝీలను ప్రధాని మోదీ ప్రత్యేకంగా అభినందించారు.

## చివరి మూడు రోజుల్లో ఏం జరిగిందో ప్రజలకు తెలుసు




మొదటి పేజీ తరువాయి

చెప్పారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీనే గెలుస్తుందని అన్ని సర్వేలు చెప్పాయని చివరి మూడు రోజుల్లో ఏం జరిగిందో ప్రజలకు తెలుసని అన్నారు. ఈ ఎన్నికతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ పార్టీనే అనే విషయం స్పష్టమైందన్నారు. రాజకీయాలకు మాగంటి సునీత కొత్త అయినప్పటికీ అధికార పార్టీకి గట్టి పోటీ ఇచ్చారని కామెంట్ చేశారు. ఆరు గ్యారంటీల అమలు విషయంలో రేవంత్ సర్కార్ చేసిన మోసాన్ని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లామని అన్నారు. ఈ ఎన్నిక ఎలా జరిగిందో అందరికీ తెలిసిందేనని అభ్యర్థి తమ్ముడికే మూడు ఓట్లు ఉన్నాయని అన్నారు. ఏదే ఏమైనా ప్రజా తీర్పును శిరసా వహించాలని ఈ ఫలితంతో నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందని ఆ విషయంలో శుక్రవారం బిహార్ ఎన్నికల్లో సుస్పష్టం అయిందని కేటీఆర్ అన్నారు.

## పోలీస్ శాఖలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి




విడుదల చేసింది. వీటిలో సైంటిఫిక్ ఆఫీసర్, సైంటిఫిక్ అసిస్టెంట్, లేబొరేటరీ టెక్నీషియన్, లేబొరేటరీ అటెండెంట్ పోస్టులున్నాయి. అభ్యర్థులు ఈ నెల 17 ఉదయం 8 గంటల నుంచి డిసెంబర్ 15 సాయంత్రం 5 గంటల వరకు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అర్హతలతో పాటు పూర్తి వివరాలకు వెబ్సైట్ను సందర్శించాలని తెలిపింది. నోటిఫికేషన్ పూర్తి వివరాల కోసం https://www.tgprb.inలో చూడాలని అధికారులు తెలిపారు.

## ప్రభుత్వంపై బాధ్యత పెరిగింది



హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. శుక్రవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో గెలుపు కోసం కృషి చేసిన అందరికీ కృతజ్ఞతలు చెప్పారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు, ఓటర్లకు ధన్యవాదాలు చెప్పారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు సరైన ఫలితాలు రాలేదు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత హైదరాబాద్ ప్రజలకు కాంగ్రెస్‌పై క్రమంగా నమ్మకం పెరుగుతోందని అన్నారు. గెలుపోటములకు కాంగ్రెస్ ఎప్పుడూ కుంగిపోదు, పొంగిపోదు అని చెప్పారు. ప్రజల తరపున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యం అని అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల కాంగ్రెస్ పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి జూబ్లీహిల్స్‌లో తీర్పు ఇచ్చారని తెలిపారు. ఇప్పటికైనా బీఆర్ఎస్, బీజేపీ నేతలు అర్థం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రాష్ట్ర ఆదాయంలో 65 శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోందని హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎవరి పాత్ర వాళ్లం పోషిద్దామని పిలుపునిచ్చారు. హైడ్రా, ఈగల్ వంటి సంస్థలు హైదరాబాద్ అభివృద్ధి కోసమే తెచ్చినట్లు తెలిపారు. కానీ వాటిపైనే బీఆర్ఎస్ దృష్టి పెట్టి మరీ తప్పుడు ప్రచారం చేసింది. ప్రజలు వాస్తవాన్ని గుర్తించి ఓటు వేశారని అన్నారు. సోషల్ మీడియాలో విష ప్రచారం చేయడం ఇకనైనా బీఆర్ఎస్ నేతలు ఆపాలని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు చేస్తామని మిగతా సమయంలో రాష్ట్ర అభివృద్ధే తమ లక్ష్యమని అన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇప్పుడైనా మేల్కొని సచివాలయానికి రావాలి. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై చర్చించి కలిసి సాధించుకొద్దామని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి విషయంలో కిషన్ రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారని అన్నారు. కిషన్ రెడ్డి అభ్యర్థిగా మారి ఈ ఉపఎన్నికల్లో ప్రచారం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క జూబ్లీహిల్స్‌లోనే కిషన్ రెడ్డికి 60 వేల ఓట్లు వచ్చాయి. ఆయన అభ్యర్థిగా మారి ఇన్ని రోజులు ప్రచారం చేస్తే 17 వేల ఓట్లే వచ్చాయి. ఇప్పటికైనా కిషన్ రెడ్డి తన వ్యవహార శైలి మార్చుకోవాలని హితవు పలికారు. మరోవైపు కేటీఆర్, హరీష్ రావులు ఇకనైనా అసూయ, కడుపుమంట, అహంకారం తగ్గించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడించారు. అయినా బుద్ధి రాలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చారు. అప్పటికీ వ్యవహార శైలిలో మార్పు రాలేదు. ఇప్పుడు జూబ్లీహిల్స్‌లో మళ్లీ బుద్ధి చెప్పారు. కేటీఆర్, హరీష్ రావు ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని చెప్పారు. లేకపోతే రాష్ట్రంలో బీఆర్ఎస్ కనిపించకుండా పోవడం ఖాయమని జోస్యం చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి ప్రభుత్వానికి సహకరించాలని బీఆర్ఎస్, బీజేపీ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

# చదువే ధ్యేయంగా ధైర్యంగా ముందుకు సాగాలి

## విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): చదువే ధ్యేయంగా ధైర్యంగా ముందుకు సాగాలని, విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలని స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితేనే బలమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా దిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ లెర్న్ టు రీడ్ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ని తన ఛాంబర్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్ లో ఇంటర్వ్యూ నిర్వహించి అభిరుచులు, రోల్ మోడల్‌పై విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముఖాముఖి నిర్వహించారు. బాలల దినోత్సవం ప్రాముఖ్యతపై చిన్న రోల్ ప్లే కూడా చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. దిశా ఫౌండేషన్ భాగస్వామ్యంతో జిల్లా లోని 72 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీష్ చదవడం నేర్చుకునే ప్రోగ్రాం అమలవు తుందని అన్నారు. తద్వారా విద్యార్థులు నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి పి ఎస్, ములుగు, బంజరుపల్లి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, దిశ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఎం.డి. ముబీన్, సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభోత్సవమైన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు

## జిల్లా గ్రంథాలయ సంస్థ ములుగు




ములుగు జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): ఈరోజు 14న సోమవారంన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా గ్రంథాలయ సంస్థ ములుగు నందు చైర్మన్ బి రవి చందర్ అధ్యక్షతన మరియు ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంపత్ రావు, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (డీఈవో) సిద్ధార్థ రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పీఏసీఎస్. చైర్మన్ సత్తిరెడ్డి, ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి, టాస్, ఉలస్ కోఆర్డినేటర్ కృష్ణ బాబు వీరందరూ విచ్చేసి మొదటిగా జ్యోతి ప్రజ్వలన చేసి గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్, జవహర్లాల్ నెహ్రూ మరియు సర్వస్వతి అమ్మవారి చిత్రపటాలకు పూలమాలవేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించడం జరిగినది. చైర్మన్ బి.రవి చందర్ మాట్లాడుతూ గ్రంథాలయానికి విచ్చేస్తున్న పాఠకులకు అన్ని సౌకర్యాలు అనగా వారు కోరిన పుస్తకాలు, ఫర్నిచర్, టాయిలెట్ బ్లాక్స్, నూతన భవనము ఏర్పాటు చేయడంతోపాటు బోరు మరియు షెడ్ వేపించడం జరిగినదని తెలిపినారు, మరియు ఇటి కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు ములుగు జిల్లాలో ఉన్న విద్యార్థి విద్యార్థినిలు ఇట్టి గ్రంథాలయాన్ని ఉపయోగపరచుకోవాలని కోరుతూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ప్రజా ప్రతినిధులు, గ్రంథాలయం సీనియర్ అసిస్టెంట్ ఎస్ నిఖిల్, గ్రంథ పాలకులు బి సమ్మక్క మరియు గ్రంథ పాఠకులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు



ములుగు, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా జేడీ మల్లంపల్లి మండలం, గ్రామం వెంకటేశ్వరపల్లి మాజీ సర్పంచ్ భూక్య పవన్ నాయక్ (పాప) తల్లి కీ. శే భూక్య రుక్కమ్మ అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న వెంకటేశ్వరపల్లి గ్రామానికి చేరుకొని భూక్య రుక్కమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, రుక్కమ్మ ఆత్మకు కాంతి చేకూరాలని ప్రార్థించారు.

# పక్కా ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు నిర్వహించాలి

## ప్రత్యేక అధికారులు ధాన్యం కేంద్రాలను, వసతి గృహాలను పరిశీలించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోల్ల కేంద్రాలు నిర్వహించాలనీ, ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా ధాన్యం కేంద్రాలను, వసతి గృహాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా స్థాయి, ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, వ్యవసాయ, సహకార, అన్ని విభాగాల అధికారులు,ఎంపీడీవోలు లతో జిల్లా ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్ళ కేంద్రాల నిర్వహణ, అన్ని సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటికె ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియ సజావుగా ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, డిఆర్డిఏ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించినా సందర్భంలో కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని మండలాలలో పర్యటించినప్పుడు ధాన్యం కొనుగోళ్ళ కేంద్రాలు, అన్ని సంక్షేమ వసతి గృహాల పర్యటన, పరిశీలన తప్పకుండా చెయ్యాలని, వసతి గృహాల లో ప్రస్తుత శీతాకాల నేపథ్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యాసంస్థలలో పిల్లల యొక్క మానసిక స్థితిగతులపై దృష్టి పెట్టాలని వారికి అవసరం ఉన్నచోట మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ ఇప్పించాలని, విద్య క్రీడలు తదితర అంశాలలో ప్రావీణ్యం కల్పించే విధంగా విద్యాబోధనలు అందించాలని సూచించారు, హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క ఉద్యోగి వారి పరిధిలో షెడ్యూలు ప్రకారం క్రమం తప్పకుండా విధిగా కేటాయించిన విధులను నిర్వర్తించాలన్నారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, సంబంధిత సిబ్బంది ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వసతి గృహాల పరిశీలన చేయాలని ఆదేశించారు. పూర్తి స్థాయిలో పక్కా ప్రణాళిక ప్రకారం అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో ధాన్యం కొనుగోల కేంద్రాల విజయవంతం చేయుటకు సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, తొర్రూరు మండలం వెలికట్టే, అమ్మాపురం లలో ఏర్పాటుచేసిన కేంద్రాలను పరిశీలించారు, వెలికట్టులో మాయిశ్చర్ వచ్చి మిల్లులకు తరలించే ధాన్యాన్ని స్వయంగా పరిశీలించారు.

# సమాజ వికాసానికి గ్రంథాలయాలే మూల స్తంభాలు

## అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో ముఖ్య అతిథిగా పాల్గొని, గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్, ఎస్.ఆర్. రంగనాథన్, చాచా నెహ్రు, చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశ అభ్యుదయానికి, సమాజ వికాసానికి గ్రంథాలయాలే మూల స్తంభాలు అని అన్నారు. గతానికి వర్తమానానికి వారధి గ్రంథాలయాలని, నాటి తాళపత్ర గ్రంథాల నుంచి నేటి వెబ్ సోర్సెస్ వరకు ఎన్నో మార్పుల ద్వారా ప్రజలకు విజ్ఞాన అందిస్తున్నాయన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయాలకు వెళ్ళటం అలవాటు చేసుకుంటే దాని ప్రభావం వారి మేధస్సు పై తప్పక ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మోక్షం గుండం వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ షేక్ జానీ. సీనియర్ పాఠకుడు టీ వీ రామ నరసయ్య. గ్రంథ పాలకులు జి విజేందర్. సిహెచ్ రవి రుద్రారపు వీరేందర్. ఎం విజయ్. బొడ్డుపల్లి భూలక్ష్మి. బి యాదమ్మ. ఎం నరేష్. గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఆర్టీఐ నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులు

నారాయణపేట జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య ఆధ్వర్యములో సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ శ్రీ.చంద్రశేఖర్ రెడ్డికి జిల్లాలోని ప్రభుత్వ అధికారులు సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తూ, అడిగిన సమాచారాని కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి దాకా ఆర్టీఐ బోర్డులు సెక్షన్ 5(2),5(3) ప్రకారం సమాచార హక్కు చట్టం-2005 బోర్డులు నిర్వహించాలి కానీ నిర్వహించడం లేదు. అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట నియోజకవర్గం ఇంచార్జ్ గణేష్ ,మద్దూరు మండల అధ్యక్షులు పి వెంకటయ్య, మురళి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాలపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలి

## ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేశ్




హనుమకొండ కేయు, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): విద్యార్థి సంఘాలపై ప్రైవేటు విద్యాసంస్థల యజమాన్యాల తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గు చేటని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేశ్ మండిపడ్డారు. ఇటీవలే పిడి ఎస్ యూ నాయకుల పై స్మైల్ డిజి స్కూల్ శ్రీనివాస్ ఇష్టను సారంగా తిడుతూ దాడి చేయడం సరికాదని ఈ దాడిని ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తూన్నామని మంద నరేష్ తెలిపారు. పిడిఎస్యూ నాయకులపై దాడి చేయడాన్ని కాకతీయ యూనివర్సిటీ గ్రంధాలయం దగ్గర ఏబిఎస్ఎఫ్ పక్షాన నిరసన తెలపడం జరిగింది అనంతరం మంద నరేష్ మాట్లాడుతూ

విద్యార్థి సంఘ నాయకులపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యా పేరుతో విద్యను వ్యాపారం చేస్తూ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని అలాంటి ప్రైవేట్ యాజమాన్యాల పైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంద నరేశ్ డిమాండ్ చేశారు విద్యార్థి సంఘాల నాయకులు నిరంతరం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పోరాటాలు చేస్తుంటే ప్రైవేట్ యాజమాన్యాలు మాత్రం విచ్చలవిడిగా బ్రాంచి లు ఓపెన్ చేసుకొని ఇష్ట రాజ్యంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసుకొని పెద్ద పెద్ద కార్లలో తిరుగుతూ పెద్ద పెద్ద బంగ్లాలు కట్టుకొని ఎంజయ్ చేసుకొవడం జరుగుతుందనీ నిత్యం విద్యార్థులకు అందుబాటులో ఉంటూ ధర్నాలు రాస్తారోకోలు చేస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని చదువులు సైతం పక్కన పెట్టి ఉద్యోగాలను విలువైన సమయాన్ని కోల్పోయి విద్యార్థులకోసం పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకుల మీద ప్రైవేట్ యాజమాన్యాలు తప్పుడు ఆరోపణలు చేస్తూ దాడి చేయడం దారుణమని మంద నరేశ్ అన్నారు. ఇక నుండి అక్రమంగా విద్యార్థుల నుండి ఫీజులను దోచుకుంటున్న ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థ పై పోరాటాలు కొనసాగుతాయని ప్రైవేట్ యాజమాన్యాల కు తొత్తులుగా రాజకీయ నాయకులు ఉండవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి ప్రైవేట్ యాజమాన్యాల మీది చర్యలు తీసుకోని ప్రైవేట్ విద్యాసంస్థను రద్దు చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడలో జిల్లాలో ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎఫ్ కెయూ నాయకులు శ్రీకాంత్ భరత్ ఈశ్వర్ శ్రీనివాస్ వెంకటేష్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు సీసీఐ అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిట్యాల మండలంలోని ఆంజనేయ ఆగ్రో ఇండస్ట్రీస్ కాటన్ అండ్ జిన్నింగ్ మిల్లు, బాల మురగన్ మిల్లుల్లో పత్తి కొనుగోళ్లను పరిశీలించారు. పత్తి తేమ శాతం, తూకం (కాంటా), రైతుల నమోదు వివరాలు, కాపాస్ కిసాన్ యాప్‌లో నమోదులు వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖీ మాట్లాడిన కలెక్టర్, కొనుగోలు సమయంలో ఎదురవుతున్న సమస్యలు, సౌకర్యాలు, మిల్లుల వద్ద లేబర్ అందుబాటు, తూకం పద్ధతి వంటి అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని శాఖలు సమన్వయంగా పనిచేస్తూ కొనుగోలు త్వరితగతిన సాగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పత్తి విక్రయాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వయంగా శుక్రవారం చిట్యాల జిన్నింగ్ మిల్లు తనిఖీ చేసి పత్తి రైతులతో మాట్లాడారు. మీ పేరేంటి పత్తి విక్రయంలో ఏమైనా ఇబ్బందులు వస్తున్నాయా.. అని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లు సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, తహసీల్దార్ ఇమామ్ బాబా, సీసీఐ ఇంచార్జి పట్టాభి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ ఆర్థిక చేయుత



పరకాల, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణానికి చెందిన జర్నలిస్టు సూదమల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా టి డబ్ల్యూ జె ఎఫ్ పరకాల నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో, జర్నలిస్టు మిత్రులు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టి యు డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ జర్నలిజాన్ని వృత్తిగా చేసుకొన్న జర్నలిస్టులకు వృత్తిపరంగా గాని, ప్రభుత్వ పరంగా గాని ఎలాంటి ఆర్థిక భరోసా లభించడం లేదన్నారు. జర్నలిస్టు సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే జర్నలిస్టులమలు దుర్భేది జీవితాలను అనుభవిస్తున్నారని అన్నారు. శ్రీనివాస లాంటి అనేక మంది జర్నలిస్టు కుటుంబాలు వారి అనంతరం ఆర్థిక భరోసా లభించకపోవడంతో పేదరికంలో మగ్గుతున్నాయి అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జర్నలిస్టు సంక్షేమం కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శ్రీనివాస్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు టివి రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, టీడబ్ల్యూజే అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు గూడేలి నాగేంద్ర, డివిజన్ కార్యదర్శి కోకిల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి కొల్లూరి చందు, ఉపాధ్యక్షులు ఏకు రవికుమార్, సహాయ కార్యదర్శి దొమ్మటి అంబేద్కర్,బొల్లెపెల్లి రాజు , చుక్క సతీష్ ,ఐలి విజయ్, సిలివేరు రాజు,సిలువేరు మనోహర్, కోడెపాక దేవెందర్, ఓదెల శివకుమార్, జి.రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ మహాసభ గోడ పత్రిక ఆవిష్కరణ



వరంగల్ జిల్లా, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): దుగ్గొండి మండలం గిర్నిబాయి, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ బంద ప్రకాష్ ముదిరాజు ఆదేశాలతో, వరంగల్ జిల్లా అధ్యక్షులు, పొన్నం మొగిలి ముదిరాజు ఆధ్వర్యంలో, వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం గిర్నిబాయి కేంద్రంలో, జిల్లా ముదిరాజ్, మహాసభ ఏర్పాటు చేసి, నవంబర్ 21న, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం, ప్రతి గ్రామంలో ప్రతి మండల కేంద్రంలో, జిల్లా కేంద్రాలలో, జెండా ఎగురు వేయవలెనని, మరియు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ, ఆధ్వర్యంలో పిలుపునివ్వడమైనది, ఇట్టి సమావేశంలో పాల్గొన్న జిల్లా నాయకులు, పొన్న మొగిలి ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు చొప్పరి సోమయ్య ముదిరాజ్ చీఫ్ ప్రమోటర్ మత్స్యశాఖ శానబోయిన రాజ్ కుమార్ ముదిరాజ్ ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర కన్వీనర్ గుంటుక, సోమయ్య ముదిరాజ్ మాజీ మార్కెట్ చైర్మన్ నీరటి సదానందం ముదిరాజ్ జిల్లా ప్రధానకార్యదర్శి, ముద్రబోయిన సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు సంగినేని భీమ్ రాజు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల కోటి, జిల్లా డైరెక్టర్ అల్లాడి నర్సయ్య జిల్లా డైరెక్టర్ పల్లె రమేష్ దుగ్గొండి మండల అధ్యక్షులు తోట సాంబయ్య నెక్కొండ మండల అధ్యక్షులు రావుల రాజు పర్వతగిరి, మండల అధ్యక్షులు, పిట్టల భాస్కర్ వర్ధన్నపేట మండల, అధ్యక్షులు, దామ సాంబయ్య నల్లబెల్లి మండల అధ్యక్షులు సార రాములు ముత్యాల స్వామి, ఈర్ల, నరేష్, చిలకలపల్లి, నాగరాజు నీరటి రమేష్, పోలబోయిన శ్రీనివాస్, కేశ బోయిన, యాదగిరి తౌటి రవి మంద రాజు, ముత్యాల సాంబమూర్తి, గొర్రె రామకృష్ణ, ఈర్ల నరేష్, దండు రాజు, సోడా సమ్మయ్య, నీరటి సాంబయ్య, గొర్రె రాంబాబు, వివిధ గ్రామాల మత్స్య సహకార సంఘాలా అధ్యక్షులు పాల్గొన్నారు.

# తెలంగాణ కేబినెట్ సమావేశం ఖరారు



హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కేబినెట్ సమావేశానికి ముహూర్తం ఖరారైంది. ఈనెల 17 మంత్రి మండలి సమావేశం నిర్వహించబోతున్నా మని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. ఈ సమావేశంలోనే స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోబోతున్నట్లు చెప్పారు. ఈ మంత్రివర్గ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. కాగా, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలుపుతో కాంగ్రెస్ ప్రభుత్వం జోష్‌లో ఉంది. ఈ ఉత్సాహంతో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిణామాలు గమనిస్తే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెలాఖరులోగా లేదా తదుపరి నెల మొదటి వారంలోగా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ ఎన్నికలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి కొత్త స్థానిక నాయకత్వాన్ని అందించి, పార్టీ బేస్ ను మరింత బలోపేతం చేస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. అలాగే.. ఎన్నికల తర్వాత కూడా తమ ఆరు గ్యారంటీల అమలుకు స్థానిక సంస్థల ద్వారా మరింత వేగం పుంజుకోవచ్చని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఎంపీపీఎస్ సీతానగరం పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు

## ఆట పాటలతో అలరించిన విద్యార్థులు




మహబూబాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): శుక్రవారం మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, సీతానగరం ప్రాథమిక పాఠశాలలో నవంబర్ 14 ను పురస్కరించుకుని బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. అనంతరం విద్యార్థిని కీర్తన, విద్యార్థులు నెహ్రూ జీవిత చరిత్ర ను తోటి విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ,పిల్లలకు నెహ్రూ అంటే ఇష్టం అని, పిల్లల ఆనందం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన పిల్లలలో నూతన ఉత్సాహం కలుగుతుందని, పిల్లల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు చర్ప దేవి, అంగన్వాడీ సూపర్వైజర్ శ్యామల, హెల్త్ డిపార్ట్మెంట్ నుండి ఈశ్వరి, రమ్య,అంగన్వాడీ టీచర్స్ చుంచ శ్రీలత, కమల, ఆయా వీరమ్మ, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు మైదం రాజు, పులి శిరీష లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# డిగ్రీ పరీక్షలను వాయిదా వేయాలనీ విసికి వినతి



హనుమకొండ కేయు, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): కేయూ పరిధిలోని నవంబర్ 18 నుంచి నిర్వహించే 1,3,5 వ, డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ కేయూ రిసర్చ్ స్కాలర్స్ నాయకులు పరిపాలన భవనంలోని విసి ప్రతాపరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డి. తిరుపతి మాట్లాడారు. కేయూ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు ఇంకా సిలబస్ పూర్తి కాలేదని, సిలబస్ పూర్తికాక ముందే పరీక్షలు నిర్వహిస్తే ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అయితారని దాంతో ఉత్తీర్ణత శాతం పడిపోతుందని, సెలబస్ పూర్తిగా అయితేనే డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని, అప్పటివరకు కొన్ని రోజులు పరీక్షలు వాయిదా వేయాలని, ఇప్పటికే ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజుల కోసం బంద్ నిర్వహించడం, వర్షాలతో తరగతులు జరగకపోవడంతో సిలబస్ పూర్తి కాలేదని, పరీక్షలకు విద్యార్థులు ప్రిపేర్ అవడం కోసం కొంతకాలం డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వెయ్యాలని డిమాండ్ చేశారు. వీసిని కలిసిన వారిలో కేయూ రీసర్చ్ స్కాలర్స్ నేతలు బోస్కో నాగరాజ్, ఏ.సూర్య కిరణ్, విద్యార్థి సంఘ నేతలు రోనాల్డ్, బి.శేఖర్ లు పాల్గొన్నారు.

# నవ భారతానికి పునాదులు వేసింది జవహర్ లాల్ నెహ్రూ : ఈ.వి



హన్మకొండ, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): హన్మకొండ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం ఈ రోజు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ మొట్ట మొదటి ప్రధాన మంత్రి స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ.వి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ భారత దేశంలో నవ భారతానికి పునాదులు వేసి ఈనాడు ప్రపంచ దేశాల్లో గొప్ప ప్రజాస్వామిక దేశంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలబడిందంటే అది నెహ్రూ వల్లనే సాధ్యం అయింది. నెహ్రూ ముందు చూపుతో ప్రజలందరికి వైజ్ఞానిక దృక్పతంతో ఏర్పాటు చేయడం వల్లనే భారత దేశం ఈ స్థాయికి రావడం జరిగింది. పంచవర్ష ప్రణాళికలను రూపొందించి పారిశ్రామిక వ్యవసాయ రంగాలను పటిష్టం చేసారని, భూ పంపిణి విధానాన్ని అమలు చేసారు. దేశంలో సాగు నీటి ప్రాజెక్టులు, నీటి పారుదల లకు కాలువలు త్రవ్వించడం, ఆనకట్టలు కట్టించిన నెహ్రూ చేసిన కృషిని మరువలేము. భారత దేశానికి నెహ్రూ ప్రధాన మంత్రి అయ్యాక భారత దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా నిలబడింది. నెహ్రూ కుటుంబం తమ జీవితాలను దేశ ప్రజలకు అంకితమిచ్చారు. అయన ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వేంకటేశ్వర్లు, హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు బంక సరళ, ఎస్.సి డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మార్క విజయ్ కుమార్ గౌడ్, బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే కాంగ్రెస్ గెలిచింది



హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ లో మేము ఎప్పుడూ ఒక కార్పొరేటర్ కూడా గెలవలేదు. స్వాతంత్రం వచ్చినప్పుడు నుంచి ఎప్పుడు గెలవలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తాము ఉన్నంతలో ప్రయత్నం చేశామని ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. ప్రత్యేక పరిస్థితులలో జూబ్లీహిల్స్ ఎన్నికలు జరిగాయని తమ పార్టీ అక్కడ బలహీనంగా ఉందన్నారు. ఓటమిని విశ్లేషించుకుంటామని తెలిపారు. ఓల్డ్ సిటీలో కూడా ఏ పార్టీ గెలవదన్నారు. ప్రజా తీర్పును మేము శిరసా వహిస్తాం. ఎంఐఎం సహకరించడం వల్లే కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. రేవంత్ రెడ్డి ఏం చేశాడని అనుకూలంగా ఆయనకు ఓటేయాలని ప్రశ్నించారు. రెండు పార్టీలు కూడా కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాయి. కేంద్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదన్నారు. దీనిపై తాము ఫిర్యాదు చేస్తామని జీహెచ్ఎంసీ ఎన్నికలపై దృష్టిపెట్టామన్నారు. జీహెచ్ఎంసీ మేయర్ పదవి గెలుచుకోవడమే మా లక్ష్యమన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జీహెచ్ఎంసీలో అనేక చోట్ల డిపాజిట్లు దక్కలేదని గుర్తు చేశారు. అనంతరం బీహార్ ఎన్నికలపై సైతం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వానికి బీహార్ ప్రజలు పట్టడం కట్టారు. మేము ఊహించనంత భారీ విజయాన్ని ప్రజలు ఇచ్చారు. ఓటు చోరీ పై కాంగ్రెస్ పార్టీ విష ప్రచారాన్ని తిప్పికొట్టారు. దేశమంతా ఎస్ఐఆర్ జరగాలి. జూబ్లీహిల్స్ లో ఓటర్ జాబితా తప్పులు తడకగా ఉంది. కాంగ్రెస్ పార్టీ పని అయిపోయింది. ప్రజల దృష్టిలో రాహుల్ గాంధీ నవ్వుల పాలయ్యారు. ఈవీఎం హైజాక్ గురించి మాట్లాడుతున్న రాహుల్ గాంధీ మరి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎలా గెలిచాడు అని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# హైదరాబాద్‌లో అరైవ్.. అలైవ్ కార్యక్రమం




హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఎల్‌బీ స్టేడియంలో అరైవ్ అండ్ అలైవ్ రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ట్రాఫిక్ అదనపు సీపీ జోయిస్ డేవిస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు, యువత, వివిధ సంస్థల ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు. డీజీపీ శివధర్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన అర్రివ్ అలైవ్ కార్యక్రమం రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న ముఖ్యమైన చర్యగా అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు దెబ్బతింటున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తు పెట్టుకొని ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో సంవత్సరానికి సుమారు 3 వేల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, అందులో 300 మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ట్రాఫిక్ నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవయవ రవాణాలో హైదరాబాద్ పోలీసులు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించారని, అత్యవసర పరిస్థితుల్లో ట్రాఫిక్‌ను నిలిపి ఉంచి గ్రీన్‌చానెల్ ద్వారా అవయవాలను వేగంగా తరలించే సేవల్లో ముందంజలో ఉన్నామని సజ్జనార్ పేర్కొన్నారు. వర్షాలు, ఎండలు, విపత్తులు ఏ పరిస్థితుల్లోనైనా పోలీసులు ప్రజల కోసం అంకిత భావంతో పనిచేస్తున్నారని గుర్తుచేశారు. పడిన చోట ప్రమాదాన్ని చూసే వెంటనే సహాయం చేసే వారికి హైదరాబాద్ పోలీసులు గౌరవం అందిస్తున్నారని, ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకమని తెలిపారు. అర్రివ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేసి, ప్రమాదరహిత హైదరాబాద్‌ను నిర్మించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో, యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే కాకుండా, ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన అవసరాన్ని కూడా స్పష్టంగా తెలియజేశారు.

## జూబ్లీహిల్స్‌ను భ్రష్టుపట్టించిన కెటిఆర్

### కెటిఆర్ నాయకత్వంలో హరీష్ పనిచేస్తారో లేదో

### కాంగ్రెస్ విజయంపై మంత్రి వివేక్ వ్యాఖ్యలు

**హైదరాబాద్ :** ఐటీ మంత్రిగా కేటీఆర్ పదేళ్లు జూబ్లీహిల్స్‌ను భ్రష్టు పట్టించిండని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. కేటీఆర్ నాయకత్వంలో పనిచేయాలో లేదో హరీశ్ ఆలోచించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం పొందడంతో మంత్రి వివేక్ మాట్లాడారు. పదేళ్లలో జూబ్లీహిల్స్‌ను బీఆర్ఎస్ పట్టించుకోలేదని.. మున్సిపల్ మంత్రిగా పదేళ్లు కేటీఆర్ ఏం చేయలేదన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలకు మేం చేసి సంక్షేమం, అభివృద్ధిని ప్రచారం చేయడంతో పాటు బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రధానంగా వివరించామని తెలిపారు. బీఆర్ఎస్ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు సెంటిమెంట్‌కు కాకుండా అభివృద్ధికి పట్టం కట్టారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో జీహెచ్ఎంసీలో కాంగ్రెస్ స్ట్రాంగ్‌గా అవుతుందన్నారు. బీజేపీ అయితే కనీసం పోటీలో కూడా లేదు. జూబ్లీహిల్స్‌లో కమలం పార్టీ కనుమరుగైపోయింది. ఆ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కే అవకాశం లేదు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో సహా ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం కనబర్చడం కాంగ్రెస్ పనతీరుకు నిదర్శనమని వివేక్ అన్నారు.

# మూడేళ్లు లాగిన్ కాని యూజర్ల డేటాను తొలగించాల్సిందే

### డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ నిబంధనలు విడుదల

### డేటా లీక్ చేస్తే రూ.250 కోట్ల జరిమానా

### కంపెనీలకు కేంద్రం ఆదేశం



న్యూ ఢిల్లీ, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సమాచారమే అత్యంత కీలకం. ఒకరి వ్యక్తిగత వివరాలు తెలిస్తే చాలు సైబర్ మోసగాళ్లు బురిడి కొట్టించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారు. పూర్తిగా డేటాపై ఆధారపడి జీవిస్తున్న ప్రపంచంలో వ్యక్తుల సమాచారానికి ప్రాధాన్యత ఇస్తూ కేంద్రప్రభుత్వం డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ (డీపీడీపీ)ను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి శుక్రవారం ప్రభుత్వం నిబంధనలను విడుదల చేసింది. ఈ చట్టం చాలా కఠినంగా ఉండనుంది. వ్యక్తిగత సమాచారం లీక్ చేసిన కంపెనీలకు ఏకంగా రూ.250 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. తాజాగా నోటిఫై చేసిన నిబంధనల ప్రకారం, దేశంలో 2 కోట్లకు పైగా నమోదిత వినియోగదారులను కలిగి ఉన్న ఈ-కామర్స్ కంపెనీలు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు, 50 లక్షలకు పైగా నమోదిత వినియోగదారులను కలిగి ఉన్న ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు తమ యూజర్లు మూడేళ్లుగా లాగ్-ఇన్ అవ్వకపోవడం లేదా సేవలను ఉపయోగించకపోతే వారి వ్యక్తిగత డేటాను తొలగించాలని ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. వారి వ్యక్తిగత డేటా తొలగిస్తున్నట్టుగా కంపెనీలు తమ యూజర్లకు 48 గంటల ముందు సమాచారమివ్వాలి.

కంపెనీలు తాము ఏ డేటాను, ఎందుకు సేకరిస్తారనే విషయాన్ని యూజర్లకు స్పష్టంగా తెలియజేయాలి. స్పష్టమైన అనుమతిని పొందాలి. యూజర్లు ఎప్పుడైనా తమ అనుమతిని ఉపసంహరించుకునే వీలుంటుంది. ఈ అంశంపై ఫిర్యాదు చేయాలనుకుంటే నలుగురు సభ్యులతో న్యూఢిల్లీ కేంద్రంగా ఆన్‌లైన్ ద్వారా పనిచేసే డేటా ప్రొటెక్షన్ బోర్డ్ (డీపీబీ)కి ఫిర్యాదు చేయవచ్చు. చట్ట ప్రకారం అవసరమైతే తప్ప, కంపెనీలు ఇకపై అవసరం లేనప్పుడు వ్యక్తిగత డేటాను తొలగించాలి. ఒకవేళ డేటా ఉల్లంఘన జరిగితే, కంపెనీలు యూజర్లకు, డీపీబీకి 72 గంటల్లోపు తెలియజేయాలి. డేటా లీక్ గురించి, దాని ప్రభావంపై వివరణ ఇవ్వాలి. యూజర్లు సురక్షితంగా ఉండటానికి తీసుకోవలసిన చర్యలను వివరించాలి.

# హైదరాబాద్ హైటెక్స్‌లో 'ఫుడ్ ఎ ఫెయిర్ 2025' ప్రారంభం


### ఆహార పానీయ రంగంలో ఆవిష్కరణలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

### రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): దక్షిణ భారతదేశంలో ప్రముఖ ఆహార-పానీయ ( ఫుడ్ అండ్ బేవరేజ్) ట్రేడ్ ఫెయిర్‌గా గుర్తింపు పొందిన ఫుడ్ ఎ ఫేర్ 2025 నగరంలోని హైటెక్స్‌లో ఏర్పాటయింది. ఈ ఫెయిర్‌ను రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి డి. శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు, ఆధునిక, స్థిరమైన, ఆవిష్కరణలకు ప్రాధాన్యతనిచ్చే ఫుడ్ ఎకోసిస్టమ్‌ను నిర్మించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్, పారిశ్రామిక వేత్తల అభివృద్ధి, టెక్నాలజీ అనుసరణ, మార్కెట్ అభివృద్ధి వంటి కీలక రంగాల్లో దృష్టి సారించడం ద్వారా, ఆహార వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు రాష్ట్రాన్ని ప్రధాన కేంద్రంగా నిలపడమే తమ లక్ష్యం అని అన్నారు. హైదరాబాద్‌ను మరింత ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన అడుగుగా ఈ ఫుడ్ ఎ ఫెయిర్ నిలుస్తోందన్నారు. రిటైలర్లు, హోల్ సేలర్లు, తయారీదారులు, ఫుడ్ ప్రాసెసర్లు, టెక్నాలజీ ఇన్నోవేటర్లు, షెఫ్స్, వంట నిపుణులు, స్టార్టప్‌లు, కొనుగోలుదారులు అంతా ఒకే వేదికపైకి రావడం ఈ కార్యక్రమం ప్రత్యేకతని నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది ఎడిషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా ఫుడ్ ఎ 'ఫెయిర్ కలినరీ కార్నర్‌ను మొదటిసారి ప్రవేశపెట్టామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ షెఫ్స్ లైవ్ కుకింగ్ డెమోస్, ప్రత్యేకంగా ఎంపిక చేసిన టేస్టింగ్ సెషన్లు, ప్రాంతీయ వంటకాల వైభవ ఆవిష్కరణలను చక్కటి వేదికగా నిలుస్తుందన్నారు. ఈ ఫెయిర్ ఆధునిక వ్యాపారం, ఫుడ్ ఇన్నోవేషన్, విలువ పెంపు, మార్కెట్ యాక్సెస్ మధ్య గల దూరాలను తగ్గిస్తూ, కొత్త ట్రెండ్లు, టెక్నాలజీలు, వ్యాపార అవకాశాలను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 16 వరకు జరుగుతున్న ప్రదర్శనలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బి2బి మీటింగులు, ప్రోడక్ట్ లాంచ్‌లు, డిమాన్ స్ట్రేషన్స్, ఇండస్ట్రీ ఇంటరాక్షన్లు ఉంటాయని వెల్లడించారు. బ్లిట్జ్ ఎగ్జిబిషన్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఫెయిర్‌కు తెలంగాణ ప్రభుత్వ ఎమ్ఎస్ఎమ్ఇ శాఖ, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, తెలంగాణ షెఫ్స్ అసోసియేషన్ సహకారం అందిస్తున్నాయని అలాగే వైబ్రంట్ ఇండియా, హైటెక్స్‌లు కూడా నిర్వహణలో భాగం పంచుకుంటున్నాయని వివరించారు.

# ఈ నెల 19న పీఎం కిసాన్ విడతను విడుదల చేయనున్న ప్రధాని




న్యూ ఢిల్లీ, నవంబర్ 14 (తీన్మార్ న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 19న పీఎం కిసాన్ పథకం యొక్క 21వ విడతను విడుదల చేస్తారు. ఈ విడతతో, ఈ పథకం కింద ప్రత్యక్ష బదిలీలు 3 లక్షల 70 వేల కోట్ల రూపాయలు దాటాయి, దేశవ్యాప్తంగా 11 కోట్లకు పైగా రైతు కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చింది. పీఎం కిసాన్ పథకం అర్హతగల రైతు కుటుంబాలకు సంవత్సరానికి 6 వేల రూపాయలు అందిస్తుంది, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రత్యక్ష ప్రయోజన బదిలీ కార్యక్రమాలలో ఒకటిగా మారింది. ఈ పథకం ఇప్పుడు దాని ప్రయోజనాలలో 25 శాతానికి పైగా మహిళా రైతులకు అంకితం చేయబడింది. డిజిటల్ సంస్కరణలు ఈ పథకాన్ని గణనీయంగా బలోపేతం చేశాయని వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ హైలైట్ చేసింది. ఓటీపీ, బయోమెట్రిక్ లేదా ముఖ ప్రామాణీకరణ ద్వారా ఆధార్ ఆధారిత ఈ కెవైసీ సురక్షిత ప్రాప్యతను విస్తరించిందని ఇది జోడించింది. పీఎం కిసాన్ మొబైల్ యాప్, నో యువర్ స్టేటస్ మరియు ఐపీపీబీ ద్వారా డోర్ స్టెప్ ఆధార్-లింక్డ్ బ్యాంకింగ్ వంటి నవీకరించబడిన పోర్టల్ ఫీచర్లు సేవలను మరింత రైతుకు అనుకూలంగా మార్చాయి. రైతులకు మరింత మద్దతు ఇవ్వడానికి, బహుభాషా ఏఐ-ఆధారిత కిసాన్-ఇమిత్ర చాట్‌బాట్ 11 ప్రాంతీయ భాషలలో 24/7 సహాయాన్ని అందిస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది, ఇది వినియోగదారులు దరఖాస్తు స్థితి, చెల్లింపు వివరాలను తనిఖీ చేయడంలో మరియు ప్రశ్నలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. అన్ని సామాజిక సంక్షేమ ప్రయోజనాల పంపిణీని క్రమబద్ధీకరించడానికి, పునరావృతమయ్యే కాగితపు పనిని తొలగించడానికి మరియు చివరి మైలు కవరేజీని నిర్ధారించడానికి ప్రభుత్వం రైతు రిజిస్ట్రీని కూడా ప్రారంభించింది.

# చలికాలంలో ఈ హెర్బల్ టీలను రోజూ సేవించండి..

## రోగ నిరోధక శక్తి పెరిగి దగ్గు, జలుబు తగ్గుతాయి..




చలికాలంలో సహజంగానే చాలా మందికి శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, ఫ్లూ వంటి సమస్యల బారిన పడుతుంటారు. దీంతో తీవ్ర అవస్థ పడతారు. చలికాలంలో చాలా మందికి రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. దీంతో సహజంగానే ఆయా సమస్యలు వస్తుంటాయి. అయితే రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలను తీసుకుంటే ఈ సమస్యలకు సులభంగా చెక్ పెట్టవచ్చు. ఇక ఇందుకు గాను పలు హెర్బల్ టీలు మనకు ఎంతో సహాయం చేస్తాయి. సాధారణంగా చాలా మంది చలికాలంలో టీ, కాఫీలను అధికంగా తాగుతుంటారు. శరీరాన్ని వెచ్చగా ఉంచడం కోసం వారు అలా చేస్తుంటారు. అయితే వాటికి బదులుగా హెర్బల్ టీలను తాగితే మేలు జరుగుతుంది. దీంతో రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలను సులభంగా తగ్గించుకోవచ్చు. ఆయా సమస్యలను తగ్గించేందుకు పలు హెర్బల్ టీలను మనం ఈ సీజన్‌లో రోజూ తాగాల్సి ఉంటుంది.

**శిలాజిత్ టీ..**

ఆయుర్వేదంలో శిలాజిత్ అనే మూలికకు ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. ఇది హిమాలయాల్లో ఎత్తైన ప్రదేశాల్లో మాత్రమే లభించే తారు లాంటి పదార్థం. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. దీన్ని పలు ఆయుర్వేద ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. శిలాజిత్‌ను తీసుకుంటే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. అయితే శిలాజిత్‌ను ఉపయోగించి తయారు చేసిన హెర్బల్ టీని సేవించడం వల్ల మనకు ఎంతో మేలు జరుగుతుంది. ఈ టీని తాగితే మన శరీరానికి బలం లభిస్తుంది. శరీరం దృఢంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. ఈ టీని సేవించడం వల్ల మైండ్ రిలాక్స్ అయి మానసిక ప్రశాంతత లభిస్తుంది. శిలాజిత్ టీలో శొంఠి, అశ్వగంధ, జాపత్రి వంటి మూలికలను సైతం కలపాల్సి ఉంటుంది. దీంతో ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి. ఈ టీని సేవించడం వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఇక శిలాజిత్ టీ మనకు మార్కెట్‌లో లేదా ఆన్‌లైన్‌లోనూ లభిస్తుంది.

**ఫ్రూట్ టీ..**

వివిధ రకాల పండ్లను ఉపయోగించి తయారు చేసే ఫ్రూట్ టీ కూడా మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీన్ని తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ప్రస్తుతం చాలా పండ్లకు చెందిన ఫ్రూట్ హెర్బల్ టీలను తయారు చేసి విక్రయిస్తున్నారు. వీటిని తాగడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. స్ట్రాబెర్రీ, మామిడి, పుచ్చకాయ, నారింజ వంటి పండ్లకు చెందిన ఫ్రూట్ టీలు



మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని రోజూ తయారు చేసుకుని తాగవచ్చు. ఈ ఫ్రూట్ టీలను సేవిస్తుంటే అనేక రకాల విటమిన్లు, మినరల్స్ లభిస్తాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దగ్గు, జలుబు వంటి సమస్యలను తగ్గిస్తాయి. ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మనస్సు ప్రశాంతంగా మారేలా చేస్తాయి. దీంతో మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. అలాగే రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి తగ్గుతుంది.

**పసుపు టీ..**

రోజూ మనం వంటల్లో వాడే పసుపుతో టీ తయారు చేసి తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. గోరు వెచ్చని నీటిలో కాస్త పసుపు వేసి బాగా కలిపి తాగుతుండాలి. పసుపులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. పసుపును రోజూ తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులను తగ్గించుకోవచ్చు. అలాగే అధిక బరువు తగ్గుతారు. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. ఇలా ఆయా టీలను సేవించడం వల్ల చలికాలంలో సులభంగా రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. దగ్గు, జలుబు వంటి సమస్యలను తగ్గించుకుని ఆరోగ్యంగా ఉండవచ్చు.



# ఆలుబుఖర పండ్లను రోజూ తింటే ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయో తెలుసా..?

ఆలుబుఖర పండ్లు మనకు చూడచక్కని ఎరుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వీటిని చూడగానే నోట్లో నీళ్లూరతాయి. ఈ పండ్లు ఎంతో రుచిగా ఉంటాయి. చాలా మంది ఈ పండ్లను ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఆలుబుఖర పండ్లు అనేక పోషకాలను కలిగి ఉంటాయి. ప్లమ్ జాతికి చెందిన ఈ పండ్లు మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ అందుబాటులో ఉన్నాయి. ఆలుబుఖర పండ్లను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఈ పండ్లు మనకు అనేక పోషకాలను, ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. ఆలుబుఖర పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్దకం తగ్గేలా చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండ్లలో సార్బిటాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. కనుక రోజూ సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి.

**ఎముకల దృఢత్వానికి..**

ఆలుబుఖర పండ్లను తినడం వల్ల ఎముకలకు ఎంతో మేలు జరుగుతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం, ఆలుబుఖర పండ్లను తింటే ఎముకల సాంద్రత పెరుగుతుంది. దీని వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి. వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ పండ్లలో విటమిన్ కె, మాంగనీస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల నిర్మాణానికి, దృఢత్వానికి సహాయం చేస్తాయి. ఆలుబుఖర పండ్లలో పాలిఫినాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. శరీరంలోని వాపులు, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఈ పండ్లలో ఉండే ఆంథో సయనిన్స్ అనే సమ్మేళనాలు యాంటీ క్యాన్సర్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక వీటిని తింటే క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు.

**డయాబెటిస్ ఉన్నవారికి..**

ఆలుబుఖర పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. పైగా వీటిల్లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గేలా చేస్తాయి. అందువల్ల ఈ పండ్లను తింటే డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. ఆలుబుఖర పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని ద్రవాలను సమతుల్యంలో ఉంచుతుంది. సోడియం స్థాయిలను తగ్గిస్తుంది. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. అలాగే శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు.

**డ్రై ఫ్రూట్స్ రూపంలో..**

ఆలుబుఖర పండ్లు మనకు తాజాగా, డ్రై ఫ్రూట్స్ రూపంలో రెండు రకాలుగా లభిస్తాయి. డయాబెటిస్ ఉన్నవారు తాజా పండ్లను తినాలి. డ్రై ఫ్రూట్స్ రూపంలో ఉండే ఆలుబుఖర పండ్లను తింటే షుగర్ ఎక్కువగా లభించి రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. కనుక షుగర్ ఉన్నవారు ఈ పండ్లను డ్రై ఫ్రూట్స్ రూపంలో తినకూడదు. ఇలా ఆలుబుఖర పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# వైట్ బ్రెడ్‌ను తరచూ తింటున్నారా..?

## అయితే అది ఎంత అనారోగ్యకరమో తెలుసా..?

వైట్ బ్రెడ్‌ను సాధారణంగా చాలా మంది తరచూ తింటూనే ఉంటారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ ఆలస్యం అవుతుందని చెప్పి బ్రెడ్ ఆమ్లెట్ చేసుకుని తింటారు. అలాగే బ్రెడ్‌తో పలు రకాల తీపి వంటకాలను సైతం చేసుకుంటారు. అయితే వైట్ బ్రెడ్‌ను తినడం మంచిదేనా..? అసలు దాన్ని దేంతో తయారు చేస్తారు..? దీన్ని తినడం వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి..? ఎలాంటి నష్టాలు ఉంటాయి..? అన్న వివరాలను వైద్యులు, పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు. వైట్ బ్రెడ్‌ను చాలా మంది వాస్తవానికి ఆరోగ్యకరమైందని అనుకుంటారు. జ్వరం వచ్చినప్పుడు తేలిగ్గా జీర్ణమవుతుందని చెప్పి పాలలో వైట్ బ్రెడ్ ముంచుకుని తింటారు. అయితే వాస్తవానికి వైట్ బ్రెడ్ మన ఆరోగ్యానికి అసలు ఏమాత్రం మంచిది కాదని అంటున్నారు. దీన్ని అతిగా తింటే అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**ఇలా తయారు చేస్తారు..**

వైట్ బ్రెడ్‌ను చాలా వరకు మైదా పిండితోనే తయారు చేస్తారు. మీరు బ్రెడ్ ప్యాకెట్‌పై అది దేనితో తయారైందో చూసి తెలుసుకోవచ్చు. గోధుమ పిండిని నేరుగా ఉపయోగించరు. దాన్ని బాగా రీఫైన్ చేసి అప్పుడు దాంతో బ్రెడ్ తయారు చేస్తారు. కొందరు పాలతో తయారు చేశామని చెప్పి మిల్క్ బ్రెడ్‌ను విక్రయిస్తున్నారు. కానీ అందులో పాల శాతం ఎంత ఉందో, పిండి శాతం ఎంత ఉందో కచ్చితంగా చూసి తెలుసుకోవాల్సి ఉంటుంది. వైట్ బ్రెడ్‌ను చాలా మంది ఆరోగ్యకరమైన ఆహారం అని అనుకుంటారు. ఎప్పుడో ఒకసారి తింటే ఫర్వాలేదు. కానీ తరచూ ఈ బ్రెడ్‌ను అసలు తినకూడదు. ఇది ఆరోగ్యానికి చాలా హాని చేస్తుంది. వైట్ బ్రెడ్ తయారీకి ఉపయోగించే మైదా పిండి లేదా రీఫైన్ చేయబడిన గోధుమ పిండి మనకు రోగాలను కలిగిస్తుంది.

**పోషకాలు ఉండవు..**

వైట్ బ్రెడ్‌లో సాధారణంగా పోషకాలు ఏమీ ఉండవు. ఒక వేళ ఉన్నా కూడా చాలా స్వల్ప మోతాదులో ఉంటాయి. వైట్ బ్రెడ్‌ను తింటే షుగర్ లెవల్స్ అమాంతం పెరుగుతాయి. దీని వల్ల దీర్ఘకాలంలో శరీరంలో ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. ఇది టైప్ 2 డయాబెటిస్‌కు దారి తీస్తుంది. వైట్ బ్రెడ్ వల్ల మన శరీరానికి క్యాలరీలు



అధికంగా లభిస్తాయి. ఇవన్నీ కొవ్వుగా మారి నిల్వ ఉంటాయి. దీంతో అధికంగా బరువు పెరుగుతారు. ఇది ఇంకా ఇతర అనేక సమస్యలను కలగజేస్తుంది. వైట్ బ్రెడ్ తయారీకి ఉపయోగించే పిండిని ప్రాసెస్ చేసేందుకు గాను పొటాషియం బ్రోమేట్, అజోడి కార్బొనమైడ్, క్లోరిన్ డయాక్సైడ్ వంటి రసాయనాలను ఉపయోగిస్తారు. కనుక వైట్ బ్రెడ్ తినడం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. అలాంటి పిండితో తయారు చేసిన బ్రెడ్‌ను తింటే స్థూలకాయం బారిన పడతారు. దీంతో గుండె జబ్బులు, డయాబెటిస్, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి.

**అనేక సమస్యలు..**

వైట్ బ్రెడ్ గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా అధికంగా ఉంటుంది. దీన్ని తిన్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయిలు అమాంతం పెరుగుతాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి ఈ బ్రెడ్ అసలు మంచిది కాదు. ఈ బ్రెడ్‌ను తరచూ తింటే జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే వైట్ బ్రెడ్‌కు బదులుగా బ్రౌన్ బ్రెడ్ లేదా హోల్ గ్రెయిన్ బ్రెడ్ ను తింటే మంచిది. వీటిల్లో ఫైబర్‌తోపాటు పోషకాలు కాస్త ఎక్కువ శాతం ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కనుక ఇకపై బ్రెడ్‌ను తింటే వైట్ బ్రెడ్‌కు బదులుగా ఆయా బ్రెడ్‌లను తినడం మంచిది. దీని వల్ల రోగాల బారిన పడకుండా ఉంటారు.

# దాల్చిన చెక్కతో ఇంటి చిట్కాలు.. అనేక అనారోగ్య సమస్యలకు అద్భుతంగా పనిచేస్తుంది..

దాల్చిన చెక్క మన అందరి ఇళ్లలోనూ ఉంటుంది. దీన్ని మనం మసాలా దినుసుగా అనేక వంటకాల్లో ఉపయోగిస్తుంటాం. దీన్ని మసాలా వంటకాల్లో ఎక్కువగా వేస్తుంటారు. దాల్చిన చెక్కను వేయడం వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. దాల్చిన చెక్కలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి మనకు కలిగే వ్యాధులను నయం చేసేందుకు సహాయం చేస్తాయి. దాల్చిన చెక్క మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అయితే పలు ఇంటి చిట్కాల్లో దాల్చిన చెక్కను ఎలా ఉపయోగించాలి, దీంతో ఏమేం లాభాలను పొందవచ్చు అన్న విషయాలపై చాలా మంది ఆలోచిస్తుంటారు. కానీ దాల్చిన చెక్కను చాలా సులభంగా ఉపయోగించవచ్చు. దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



**కీళ్ల నొప్పులు, వాపులకు..**

ఆర్థరైటిస్ ఉన్నవారికి దాల్చిన చెక్క ఎంతో మేలు చేస్తుంది. ఒక టీస్పూన్ దాల్చిన చెక్క పొడి, 2 టీస్పూన్ల నీరు, ఒక టీస్పూన్ తేనె కలిపి మెత్తని పేస్ట్‌లా చేయాలి. ఆ మిశ్రమాన్ని నొప్పి ఉన్న చోట రాయాలి. దీంతో ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఒక కప్పు నీటిలో 3 గ్రాముల దాల్చిన చెక్క పొడిని కలిపి రోజుకు రెండు సార్లు తీసుకోవాలి. దీంతో విరేచనాలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం మెరుగు పడుతుంది. కొద్దిగా దాల్చిన చెక్క పొడి, నిమ్మరసంలను తీసుకుని బాగా కలిపి మిశ్రమంగా చేయాలి. దాన్ని మొటిమలు, మచ్చలు, బ్లాక్ హెడ్స్ పై రాయాలి. కొంత సేపటి తరువాత కడిగేయాలి. ఇలా రోజూ చేయడం వల్ల ఆయా సమస్యలు తగ్గుతాయి. ఆలివ్ నూనెను 100 ఎంఎల్ మోతాదులో తీసుకుని కొద్దిగా వేడి చేయాలి. అందులో ఒక టీస్పూన్ దాల్చిన చెక్క పొడి, 2 టీస్పూన్ల తేనె కలిపి ఆ మిశ్రమాన్ని సీసాలో నిల్వ చేసుకోవాలి. కొంత సేపటి తరువాత దాల్చిన చెక్క పొడి నూనెలో బాగా కలుస్తుంది. ఆ తరువాత ఆ మిశ్రమాన్ని తలకు బాగా రాయాలి. 15-30 నిమిషాల పాటు అలాగే ఉండి కడిగేయాలి. ఇలా తరచూ చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

**అధిక బరువు తగ్గేందుకు..**

ఒక కప్పు నీటిని మరిగించి అందులో 1 టీస్పూన్ తేనె, అర టీస్పూన్ దాల్చిన చెక్క పొడిని కలపాలి. ఆ మిశ్రమం ఉన్న పాత్రపై మూత పెట్టి దాన్ని 30 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత అందులో మరికొంత తేనె కలపాలి. ఆ మిశ్రమాన్ని నిద్రించే ముందు సగం తాగాలి. మిగిలిన సగాన్ని మరుసటి రోజు ఉదయం పరగడుపునే తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే శరరీంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఒక కప్పు నీటిలో ఒక టీస్పూన్ దాల్చిన చెక్క పొడిని వేసి బాగా కలిపి ఆ మిశ్రమంతో నోటిని పుక్కిలించాలి. ఇలా చేస్తే నోట్లో ఉండ బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. ఒక టీస్పూన్ తేనె, చిటికెడు దాల్చిన చెక్క పొడిని తీసుకుని బాగా కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి రాయాలి. కొంతసేపు ఆగాక కడిగేయాలి. ఇలా చేస్తుంటే ముఖం కాంతివంతంగా మారుతుంది. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి. ముఖం అందంగా కనిపిస్తుంది.

**దగ్గు, జలుబు నుంచి ఉపశమనం..**

ఒక కప్పు నీటిని తీసుకుని మరిగించాలి. నీరు మరుగుతున్నప్పుడు అందులో పావు టీస్పూన్ దాల్చిన చెక్క పొడి, పావు టీస్పూన్ లవంగాల పొడి, అర టీస్పూన్ అల్లం రసం వేసి కలపాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని గోరు వెచ్చగా ఉండగానే తాగేయాలి. ఇలా చేస్తుంటే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఒక టీస్పూన్ నీరు, ఒక టీస్పూన్ దాల్చిన చెక్క పొడిని కలిపి మిశ్రమంగా చేసి దాన్ని నుదుటిపై రాయాలి. తలనొప్పి తగ్గుతుంది. ఒక కప్పు నీటిని బాగా మరిగించాలి. అనంతరం అందులో అర టీస్పూన్ దాల్చిన చెక్క పొడిని వేయాలి. తరువాత 5 నిమిషాలు ఉంచాలి. అనంతరం ఆ మిశ్రమంలో తేనె కలపాలి. దాన్ని రోజుకు రెండు సార్లు తాగాలి. దీంతో నిద్రలేమి సమస్య తగ్గుతుంది. నిద్ర బాగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. ఇలా దాల్చిన చెక్క పొడిని పలు ఇంటి చిట్కాల్లో ఉపయోగించి దాంతో ఆయా అనారోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# మొదటి రోజు టీమిండియాదే..



**తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించిన భారత్**

**సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 159 ఆలౌట్**

**సఫారీల పతనాన్ని శాసించిన జస్‌ప్రీత్ బుమ్రా**

**మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్**

**వికెట్ నష్టానికి 37 పరుగులు చేసిన భారత్**




రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి మ్యాచ్ టీమిండియా పట్టుబిగించే దిశగా సాగుతోంది. కోల్‌కతా వేదికగా శుక్రవారం ప్రారంభమైన ఈ టెస్ట్‌లో భారత్ సమష్టిగా రాణించింది. దాంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 37 పరుగులు చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్(12) విఫలమైనా.. కేఎల్ రాహుల్59 బంతుల్లో 2 ఫోర్లతో 13 బ్యాటింగ్), వాషింగ్టన్ సుందర్(38 బంతుల్లో 6 నాటౌట్) క్రీజులో ఉన్నారు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్ ఒక వికెట్ తీసాడు. భారత్ ఇంకా 122 పరుగుల వెనుకంజలో ఉంది.అంతకుముందు సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 159 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్లు ఎయిడెన్ మార్క్‌రమ్(48 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 31), వియాన్ మల్డర్(51 బంతుల్లో 3 ఫోర్లతో 24), ర్యాన్ రికెల్టన్(22 బంతుల్లో 4 ఫోర్లతో 23), టోనీ డీ జోర్జి(55 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(5/27) ఐదు వికెట్లతో సఫారీ పతనాన్ని శాసించాడు. మహమ్మద్ సిరాజ్(2/47), కుల్దీప్ యాదవ్(2/36) రెండేసి వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్ ఒక వికెట్ పడగొట్టాడు.టాస్ గెలిచిన బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికాకు ఓపెనర్లు ఎయిడెన్ మార్క్‌రమ్(31), ర్యాన్ రికెల్టర్(23) శుభారంభం అందించారు. వన్డే తరహా బ్యాటింగ్‌తో దూకుడుగా ఆడిన ఈ జోడీ తొలి వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యాన్ని అందించింది. క్రీజులో సెట్ అయిన ఈ జోడీని జస్‌ప్రీత్ బుమ్రా విడదీసాడు. ర్యాన్ రికెల్టన్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. తన మరుసటి ఓవర్‌లో మార్క్‌రమ్‌ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. కెప్టెన్ టెంబా బవుమా(3)ను కుల్దీప్ యాదవ్ పెవిలియన్ చేర్చగా.. టోనీ డీ జోర్జితో కలిసి వియాన్ మల్డర్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశాడు. దాంతో సౌతాఫ్రికా 105/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో భారత బౌలర్లు చెలరేగారు. వియాన్ మల్డర్‌ను కుల్దీప్ యాదవ్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 43 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కైల్ వెరైన్(16), మార్కో జాన్సెన్(0)లను సిరాజ్ ఒకే ఓవర్‌లో ఔట్ చేయడంతో సౌతాఫ్రికాకు కోలుకోలేని దెబ్బ తగిలింది. కార్బిన్ బోచ్(5)ను అక్షర్ పటేల్ వికెట్ల ముందు బోల్తా కొట్టించగా సౌతాఫ్రికా 154/8తో టీ బ్రేక్ వెళ్లింది. మూడో సెషన్ ఆరంభంలోనే మూడు బంతుల వ్యవధిలోనే సిమన్ హర్మర్(5), కేశవ్ మహరాజ్(0)లను బుమ్రా ఔట్ చేసి సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌కు తెరదించాడు.వ అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్ యశస్వి జైస్వాల్(12) తీవ్రంగా నిరాశపర్చాడు. మూడు ఫోర్లతో జోరు కనబర్చిన అతన్ని మార్కో జాన్సెన్ క్లీన్ బౌల్డ్ చేశాడు. క్రీజులోకి వచ్చిన సుందర్‌తో కలిసి కేఎల్ రాహుల్ మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డాడు. కొత్త బంతితో సఫారీ పేసర్లు చెలరగడంతో భారత బ్యాటర్లు ఆచితూచి ఆడారు. జిడ్డు బ్యాటింగ్‌తో వికెట్లను కాపాడుకున్నారు. ముఖ్యంగా రాహుల్ అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్‌తో బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచాడు. మరోవైపు సుందర్ సైతం అదే తరహాలో ఇన్నింగ్స్‌కు అడ్డుగోడలా నిలిచాడు. వెలుతురు లేమి కారణంగా అంపైర్లు త్వరగానే తొలి రోజు ఆటను ముగించారు.



## దోహాలో వైభవ్ సూర్యవంశీ ఊచకోత

టీమ్ ఇండియా యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ స్థాయిలో తన సత్తా చాటుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ టోర్నమెంట్‌లో వైభవ్ అద్భుత ప్రదర్శన చేశాడు. లీగ్ మ్యాచ్‌లో భాగంగా జరిగిన పోరులో సంచలన శతకం నమోదు చేసి, భారత క్రికెట్‌లో చరిత్ర సృష్టించాడు. ఈ టోర్నమెంట్‌లో అఫ్ఘానిస్థాన్ 'ఏ' జట్టుతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ కేవలం 32 బంతుల్లోనే సెంచరీ మార్కును చేరుకున్నాడు. ఈ సెంచరీ టీ20 క్రికెట్‌లో భారతీయ ఆటగాడు సాధించిన సంయుక్త రెండో వేగవంతమైన శతకంగా నమోదైంది. ముఖ్యంగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన టోర్నమెంట్‌లో, భారత్ తరఫున అత్యంత వేగవంతమైన సెంచరీల జాబితాలో వైభవ్ స్థానం సంపాదించాడు. ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ మ్యాచ్‌లో యుఎఇతో జరిగిన మ్యాచ్‌లో ఇండియా ఎ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ కేవలం 32 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. తన ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 9 సిక్సర్లు బాదాడు. కేవలం 17 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న వైభవ్.. ఆ తర్వాత 15 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. మరో ఓపెనర్ ప్రియాంష్ ఆర్య 6 బంతుల్లో 10 పరుగులు చేసి అవుట్ కావడంతో ఇండియా ఎ జట్టు తొలి వికెట్ త్వరగానే పడిపోయింది. ఇంతలో, వైభవ్ తన పోరాటం ఏమాత్రం ఆపలేదు. మరో ఎండ్‌లో నమన్ ధీర్ కూడా అతనికి మద్దతు ఇచ్చాడు. అతను కూడా అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు.ప్రియాంష్ ఆర్య రూపంలో ఇండియా ఎ జట్టు తొలి వికెట్‌ను కేవలం 16 పరుగుల వద్ద కోల్పోయింది. ఈలోగా, వైభవ్ సూర్యవంశీ 300 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తున్నాడు. కేవలం 10 ఓవర్లలోనే భారత్ 150 పరుగుల మార్కును దాటింది. వైభవ్ సెంచరీ చేరుకునే సమయానికి, అతను కేవలం 7 డాట్ బాల్స్ మాత్రమే ఎదుర్కొన్నాడు. లేకపోతే, అతను ప్రతి బంతిని ఫోర్ లేదా సిక్స్ కొట్టేవాడని అనిపించింది. చాలా వరకు, అతను ఈ మిషన్‌లో విజయం సాధించాడు. అవతలి చివరలో నిలబడి ఉన్న నమన్ ధీర్ దానిని పూర్తిగా ఆస్వాదిస్తున్నాడు.వైభవ్ కేవలం 42 బంతుల్లోనే 144 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 11 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. ఒక బ్యాట్స్‌మన్ తన ఇన్నింగ్స్‌లో ఎక్కువ సిక్సర్లు, తక్కువ ఫోర్లు బాదడం చూడటం చాలా అరుదు. అతని స్ట్రైక్ రేట్ 342.86గా ఉంది. నమన్ ధీర్ 23 బంతుల్లో 34 పరుగులు చేశాడు.

## షమీకి మళ్లీ దక్కని చోటు



టీమిండియా ఫాస్ట్ బౌలింగ్ విభాగాన్ని ఏళ్ల తరబడి తన భుజాలపై మోసిన స్టార్ పేసర్ మహ్మద్ షమీ ప్రస్తుతం జట్టులో లేకపోవడంపై పెద్ద చర్చ జరుగుతోంది. రంజీ ట్రోఫీలో బెంగాల్ తరఫున అద్భుతంగా రాణించినప్పటికీ.. షమీకి భారత టెస్ట్ జట్టులో చోటు దక్కలేదు. ఈ అంశంపై దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌కు ముందు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పందించాడు. మహ్మద్ షమీ సామర్థ్యాన్ని జట్టు యాజమాన్యం గౌరవిస్తున్నప్పటికీ.. యువ పేసర్ల ఇటీవల ప్రదర్శనను విస్మరించలేమని గిల్ స్పష్టం చేశాడు.భారత్, దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ నవంబర్ 14 నుంచి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ప్రారంభం కానుంది. డబ్ల్యూటీసీ 2025-27 పాయింట్ల పట్టికలో భారత్ తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడానికి ఈ సిరీస్ అత్యంత కీలకం. కోల్‌కతా టెస్ట్‌కు ముందు జరిగిన మీడియా సమావేశంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. "డబ్ల్యూటీసీ ఫైనల్స్‌కు చేరడానికి ఈ టెస్ట్ మ్యాచ్‌లు చాలా కీలకం. దక్షిణాఫ్రికా చాలా బలమైన ఛాంపియన్ జట్టు. ఆస్ట్రేలియాపై ఆడిన తర్వాత వెంటనే రెడ్ బాల్ క్రికెట్‌కు మారడం శారీరకంగా, మానసికంగా కష్టమే అయినా, ప్రొఫెషనల్‌గా దాన్ని ఎదుర్కోవాలి," అని అన్నాడు.అనుభవజ్ఞుడైన మహ్మద్ షమీ లేకపోవడంపై ప్రశ్నించగా.. గిల్ చాలా వ్యూహాత్మకంగా సమాధానం ఇచ్చాడు. "షమీ భాయ్ లాంటి బౌలర్లు చాలా అరుదుగా ఉంటారు. కానీ మేము ప్రస్తుతం జట్టులో ఉన్న ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, బుమ్రా, సిరాజ్ వంటి ఆటగాళ్ల ఇటీవల అద్భుత ప్రదర్శనను విస్మరించలేము." అని అన్నాడు. ఈ కామెంట్స్‌తో జట్టు యాజమాన్యం షమీ స్థానంలో యువ పేసర్లు ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణపై పూర్తి విశ్వాసం ఉంచిందని స్పష్టమవుతోంది. షమీ ఎంపిక గురించి తుది నిర్ణయం సెలెక్టర్లదే అని చెబుతూనే, గిల్ తన నలుగురు పేసర్ల బృందంపై పూర్తి నమ్మకాన్ని ప్రదర్శించాడు.కెప్టెన్‌గా కోల్‌కతాలో అడుగు పెట్టడంపై శుభ్‌మన్ గిల్ తన భావోద్వేగాలను పంచుకున్నాడు."కోల్‌కతా నగరం నాకు చాలా ప్రత్యేకమైనది, నా ఐపీఎల్ కెరీర్ ఇక్కడే మొదలైంది. ఈ నగరం పంజాబ్ లాగే అనిపిస్తుంది. గతంలో పింక్ బాల్ టెస్ట్‌కు జట్టులో ఉన్నా ఆడలేదు. ఇప్పుడు కెప్టెన్‌గా ఇక్కడ ఆడటం చాలా ప్రత్యేకమైన అనుభూతి" అని గిల్ చెప్పాడు.కెప్టెన్సీ సమయంలో తన బలంపై నమ్మకం ఉంచుతానని, జట్టు కూర్పు విషయంలో అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకుంటానని తెలిపాడు. పిచ్ అంచనా: ఈడెన్ గార్డెన్స్ వికెట్ సాధారణ భారత పిచ్‌లా ఉందని, సాయంత్రం వేళ వెలుతురు తగ్గే సమయాల్లో ఫాస్ట్ బౌలర్లకు సహాయం లభించినప్పటికీ, భారత పరిస్థితుల్లో స్పిన్నర్లే ఆట ఫలితాన్ని నిర్ణయిస్తారు అని గిల్ అంచనా వేశాడు. గిల్ జట్టులోని నాణ్యమైన ఆల్‌రౌండర్ల బలం గురించి నమ్మకంగా మాట్లాడాడు. అయితే అదనపు ఆల్‌రౌండర్ లేదా అదనపు స్పిన్నర్ (అక్షర్ పటేల్ లేదా కుల్దీప్ యాదవ్) ఎంపిక అనేది ఒక సవాలుతో కూడుకున్నదని అంగీకరించాడు. "నేను ఇప్పుడిప్పుడే కెప్టెన్‌గా ఇవన్నీ నేర్చుకుంటున్నాను," అని గిల్ వ్యాఖ్యానించడం గమనార్హం.

## జట్టులో ప్రయోగాలు చేయడం ఆపరా?

**మేనేజ్‌మెంట్‌పై ఆకాశ్ చోప్రా విమర్శలు**

టీమిండియా మేనేజ్‌మెంట్‌పై మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా విమర్శలు గుప్పించాడు. జట్టులో ప్రయోగాలు చేయడం ఆపరా? అని ప్రశ్నించాడు. బ్యాటర్లతో మ్యూజికల్ చైర్ ఆడటం సరికాదని అభిప్రాయపడ్డాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా జరుగుతున్న తొలి మ్యాచ్‌లో టీమిండియా నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగింది. స్పెషలిస్ట్ బ్యాటర్ సాయి సుదర్శన్ స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ అయిన వాషింగ్టన్ సుందర్‌ను తీసుకుంది. అయితే ఈ నిర్ణయాన్ని ఆకాశ్ చోప్రా తప్పుబట్టాడు. మూడో స్థానంలో మ్యూజికల్ చైర్ ఆడటం సరికాదన్నాడు. సాయి సుదర్శన్‌ను తుది జట్టులో ఆడించలేనప్పుడు జట్టులోకి ఎందుకు తీసుకున్నారు? అని ప్రశ్నించాడు.'ఢిల్లీలో అతను ఆడిన ఇన్నింగ్స్ విషయంలో సంతృప్తిగా లేనప్పుడు జట్టులోకి ఎందుకు తీసుకున్నారు. జట్టులో 15 మంది సభ్యులు ఉండాలని సాయి సుదర్శన్‌ను తీసుకోవడం సరికాదు. మూడో స్థానంలో విపరీతమైన ప్రయోగాలు చేయడం ఆపరా? ఎవరైనా ఆటగాడు స్క్వాడ్‌లో ఉండి, తుది జట్టులో లేకుంటే.. అతనిలో నైపుణ్యం లేదని కాదు. ఆటగాళ్లను సన్నద్ధులను చేయడంలో తప్పులేదు. కానీ.. మూడో స్థానాన్ని మ్యూజికల్ చైర్‌లా మార్చకూడదు. ఇంతకుముందు కరుణ్ నాయర్ ఆడాడు. తర్వాత అభిమన్యు ఈశ్వరన్‌ను ఆడిస్తారేమో'అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు.సాయి సుదర్శన్ స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను ఆడించడంపై అనిల్ కుంబ్లే కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. జట్టులో స్పెషలిస్ట్ బ్యాటర్లు ముగ్గురు మాత్రమే ఉన్నారని, ఆల్‌రౌండర్లతోనే జట్టు నిండిపోయిందన్నాడు. మూడు ఫార్మాట్లలో టీమిండియా ఇదే ఫార్ములాను అనుసరిస్తుందని చెప్పాడు.

## ముంబయి జట్టులోకి శార్దూల్ ఠాకూర్



2026 ఐపీఎల్ సందడి మొదలైపోయింది. ఆయా జట్లు ట్రేడింగ్‌లో ఎవరిని తీసుకోవాలి పర్స్ వ్యాల్యూ ఎంత మిగిలి ఉంది అనే లెక్కలేసుకుంటున్న సమయంలో స్టార్ జట్టు ముంబయి ఇండియన్స్ ట్రేడింగ్ డీల్స్ షురూ చేసేసింది. జట్టులోకి ఇద్దరు పవర్‌ఫుల్ ప్లేయర్లను తీసుకుంది. ఈ విషయాన్ని ముంబయి అధికారికంగా ప్రకటించింది. దీంతో ముంబయి అభిమానుల్లో జోష్ పెరిగింది.ముంబయి ముందుగా స్టార్ పేసర్ శార్దూల్ ఠాకూర్‌ను జట్టులోకి తీసుకుంది. ఈ పేసర్ కోసం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో రూ.2 కోట్లకు ట్రేడ్ ఒప్పందం కుదుర్చుకుంది. శార్దూల్ బౌలింగ్‌తోపాటు జట్టుకు అవసరమైనప్పుడు బ్యాటింగ్ కూడా చేయలగడు. ఇది కలిసొచ్చే అంశం. అయితే ముంబయి ఈ ట్రేడింగ్‌లో అర్జున్ తెందుల్కర్‌ను ఇచ్చేసి, శార్దూల్‌ను తీసుకోనుందని మొదట్లో వార్తలు వినిపించాయి. కానీ, ఇప్పటికైతే ఈ డీల్‌కు సంబంధించి షరతులు బయటకు రాలేదు. మరి అర్జున్ ముంబయిలోనే ఉంటాడా లేదా రూ.2 కోట్లతో పాటు అర్జున్‌ను ఇచ్చేందుకు డీల్ కుదిరిందా అనేది తెలియాల్సి ఉంది. అయితే గత వేలంలో శార్దూల్‌ను లఖ్‌నవూ రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. ఇప్పుడు అంతే మొత్తానికి ముంబయి తీసుకుంది. 2025 సీజన్‌లో శార్దూల్ 10 మ్యాచ్‌ల్లో 13 వికెట్లు పడగొట్టాడు. ఇక ఓవరాల్‌గా ఐపీఎల్‌లో 105 మ్యాచ్‌లు ఆడిన ఠాకూర్ 107 వికెట్లు పడగొట్టి, 325 పరుగులు చేశాడు. అయితే గతంలోనూ శార్దూల్ ముంబయిలో ఆడాడు.శార్దూల్ ఠాకూర్ ట్రేడింగ్ అనౌన్స్ చేసిన నిమిషాల్లోనే ముంబయి రెండో డీల్ గురించి ప్రకటన చేసింది. వెస్టిండీస్ స్టార్ ఆల్‌రౌండర్ రూథర్‌ఫోర్డ్‌ను గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ నుంచి ట్రేడింగ్ చేసుకుంది. రూ.2.6 కోట్ల ధరకు ముంబయి డీల్ క్లోజ్ చేసింది. 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున రూథర్‌ఫోర్డ్ 13మ్యాచ్‌ల్లో 291 పరుగులు చేశాడు. గతంలోనూ రూథర్‌ఫోర్డ్ ముంబయి ఇండియన్స్‌లో ఆడాడు. ఈ క్రమంలో రూథర్‌ఫోర్డ్ అరుదైన ఘనత సాధించాడు. ఐపీఎల్ హిస్టరీలో రెండుసార్లు ట్రేడింగ్ అయిన తొలి ఫారిన్ ప్లేయర్‌గా రికార్డు కొట్టాడు. గతంలో 2020లో దిల్లీ క్యాపిటల్స్ నుంచి ముంబయే అతడిని ట్రేడ్ చేసుకుంది. 2020లో ముంబయి ఛాంపియన్‌గా నిలిచిన జట్టులో రూథర్‌ఫోర్డ్ సభ్యుడే. ఈ రెండు డీల్స్‌తో ముంబయి జట్టును బ్యాలెన్స్ చేసుకుంది. వేలంలో మరింత మంది ఆటగాళ్లను కొనుగోలు చేసే ఆలోచనలోనూ ఉంది!అలాగే కొన్ని రోజులుగా సంజు శాంసన్- రవీంద్ర జడేజా ప్లేయర్ల కోసం రాజస్థాన్, చెన్నై జట్ల మధ్య భారీ ట్రేడింగ్ జరగొచ్చని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. రాజస్థాన్‌కు జడేజాను ఇచ్చేసి, శాంసన్‌ను జట్టులోకి తీసుకునేందుకు చెన్నై ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. గత ఐపీఎల్ మెగావేలానికి ముందు ఈ ఇద్దరు ప్లేయర్లను ఆయా జట్లు రూ.18 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకున్నాయి. ఒకవేళ ఈసారి ఈ ట్రేడ్ జరిగితే ఐపీఎల్ చరిత్రలో ఇదే ఖరీదైన డీల్ కానుంది! కానీ, శాంసన్ కోసం జడ్డూను వదులుకునే సాహసం చెన్నై చేస్తుందా? అనేది చూడాలి.

# సంక్రాంతి రిలీజ్ కోటాలో అఖండ-2?





టాలీవుడ్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్‌లలో 'అఖండ 2' ఒకటి. నందమూరి బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. 'అఖండ' బ్లాక్‌బస్టర్ విజయానంతరం వస్తున్న సీక్వెల్ కావడంతో అభిమానుల్లో ఉత్కంఠ పీక్స్‌కి చేరింది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త మీనన్, ప్రగ్యా జైస్వాల్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. బాలయ్య పవర్‌ఫుల్ లుక్, బోయపాటి స్టైల్ మాస్ ఎలివేషన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. సినిమా షూటింగ్, డబ్బింగ్ పూర్తయ్యాయి. అయితే, విజువల్ ఎఫెక్ట్స్ పనులు ఇంకా వేగంగా సాగుతున్నాయి. మేకర్స్ ముందుగా ప్రకటించిన డిసెంబర్ 5 రిలీజ్ ఇప్పటికి అనుమానాస్పదంగా మారింది. రిలీజ్‌కి ఇంకా 20 రోజులు మాత్రమే ఉన్నప్పటికీ, ప్రమోషన్స్‌లో అంత వేగం కనిపించక పోవడంతో మూవీ విడుదలపై అనుమానాలు మొదలయ్యాయి. అంతేకాక ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, మేకర్స్ ఇప్పుడు సంక్రాంతి రిలీజ్ పై దృష్టి పెట్టారని వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది జనవరి 9న విడుదల కావాల్సిన రాజాసాబ్ సినిమా పనులు పూర్తి కావడం లేదని , దీంతో ఆ స్లాట్ ఖాళీ కావచ్చని టాక్ వినిపిస్తున్న నేపథ్యంలో ఆ తేదీకి అఖండ 2ను రిలీజ్ చేసేందుకు టీమ్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే, ఈసారి సంక్రాంతికి బాలయ్య ,చిరంజీవి బాక్సాఫీస్ క్లాష్ జరిగే అవకాశం ఉంది. చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు చిత్రం'తో రానుండగా, బాలయ్య 'అఖండ 2'తో దుమ్మురేపేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికే అభిమానులు సోషల్ మీడియాలో 'అఖండ 2 ఎప్పుడు రిలీజవుతుంది?', 'సంక్రాంతికేనా?' అని ప్రశ్నలు కురిపిస్తున్నారు. మేకర్స్ త్వరలోనే రిలీజ్‌పై స్పష్టమైన ప్రకటన ఇవ్వనున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో అఖండ 2 రిలీజ్ డేట్ చర్చ హాట్ టాపిక్‌గా మారింది.



# నేడు రామోజీలో ఎస్ఎస్ఎంబీ29' మూవీ ఈవెంట్

## పాస్ ఉంటేనే రావాలన్న దర్శకుడు రాజమౌళి

మహేశ్‌బాబు కథానాయకుడిగా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో భారీ యాక్షన్ అడ్వెంచర్ తెరకెక్కుతున్న 'ఎస్ఎస్ఎంబీ29' మూవీకి సంబంధించి శనివారం రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ ఈవెంట్ ప్లాన్ చేశారు. దీనికి ప్రత్యేకంగా పాస్‌లు కూడా విడుదల చేశారు. ఈ చిత్రాన్ని శ్రీదుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్ నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం అభిమానులు, ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దర్శకుడు రాజమౌళి ఈ చిత్రానికి సంబంధించి ఏ సమాచారం లేకుండా పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రా లుక్‌లతోపాటు సంచారి పాటను విడుదల చేసి సినిమాపై మరింత ఆసక్తి రేకెత్తిస్తున్నారు. ఈ నెల 15న రామోజీ ఫిల్మ్ సిటీ ఈ చిత్రానికి సంబంధించి ఓ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జియో హాట్‌స్టార్‌లో ఈ వేడుక స్ట్రీమింగ్ కానుంది. దీనికి సంబంధించిన కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈవెంట్‌ను వీక్షించడానికి వచ్చే అభిమానులు, ప్రేక్షకుల కోసం చిత్ర బృందం ప్రత్యేకంగా పాస్‌లు సిద్ధం చేసింది. పాస్‌పోర్ట్ తరహాలో తీర్చిదిద్దిన ఈ పాస్‌లకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేశ్‌కు సంబంధించి ఆయన పుట్టినరోజులు విడుదల చేసిన ప్రీలుక్‌లో ధరించిన త్రిశూలం బొమ్మతో ప్రింట్ చేసిన పాస్‌లో లోపల పేజీలో మహేశ్, ప్రియాంక, పృథ్వీరాజ్, రాజమౌళి ఫొటోలను, ఈవెంట్‌కు వచ్చేవారు పాటించాల్సిన సలహా, సూచనలు, రూట్ మ్యాప్ అందులో ఉంచారు. ప్రస్తుతం ఈ ఇన్విటేషన్ ప్రేక్షకుల్ని ఆకర్షిస్తోంది. అంతే కాదు ఈ కార్యక్రమానికి వచ్చే ప్రేక్షకులకు జాగ్రత్తలు చెబుతూ రాజమౌళి ఓ ప్రత్యేక వీడియో కూడా విడుదల చేశారు. ఆ ఈవెంట్‌కు పాసులు ఉన్న వారిని మాత్రమే అనుమతిస్తారని, పాస్ లేకుండా వచ్చి ఇంబ్బందులకు గురి కావొద్దని రాజమౌళి స్పష్టం చేశారు. ఈ ఇన్విటేషన్ చూసి రాజమౌళి ఆలోచనలు.. ప్లానింగ్ నెక్స్ట్ లెవల్ అంటూ, నీ ఇన్నోవేటివ్ థాట్స్ వర్త్ జక్కన్న వర్త్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.



# 15 ఏళ్ల నుండి కెమెరా ముందే.. ఇంజక్షన్స్ రూమర్ పై క్లారిటీ!



ఫిలిం ఇండస్ట్రీలో మిల్కీ బ్యూటీగా పేరు సొంతం చేసుకుని అతి తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ దక్కించుకుంది తమన్నా భాటియా. శ్రీ అనే సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె.. హ్యాపీడేస్ సినిమాతో భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. ప్రభాస్, రామ్ చరణ్ , అల్లు అర్జున్, నాగచైతన్య వంటి హీరోలతో కలిసి నటించడమే కాకుండా చిరంజీవి వంటి సీనియర్ హీరోలతో కూడా నటించి ప్రేక్షకులను మెప్పించింది. ముఖ్యంగా రెండు తరాల హీరోలతో స్క్రీన్ పంచుకున్న హీరోయిన్స్ జాబితాలో ఒకరిగా పేరు సొంతం చేసుకుంది తమన్నా. ఇదిలా ఉండగా సడన్గా బరువు పెరిగిపోయి మళ్లీ బరువు తగ్గడంతో ఈమెపై కొన్ని రకాల రూమర్స్ స్ప్రెడ్ అయిన విషయం తెలిసిందే. అందంగా, స్లిమ్ముగా కనిపించడం కోసం గత కొన్ని సంవత్సరాలుగా తమన్న ఇంజక్షన్ వాడుతోంది అంటూ పెద్ద ఎత్తున రూమర్స్ వైరల్ అయ్యాయి. దీనికి తోడు తన ప్రియుడు విజయ్ వర్మతో ప్రేమలో ఉన్నప్పుడు ఫిట్నెస్ పై ఫోకస్ పెట్టని ఈమె... సడన్ గా లవ్ లో బ్రేకప్ అయిన తర్వాత మళ్లీ కెరియర్ పై ఫోకస్ పెట్టడానికి జిమ్ లో తెగ కష్టపడుతూ ఫిట్నెస్ పై ఫోకస్ పెట్టింది అంటూ పెద్ద ఎత్తున వార్తలు వైరల్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తమన్నా స్పందిస్తూ రూమర్స్ కి ఒక్క మాటతో చెక్ పెట్టింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న తమన్నా మాట్లాడుతూ.." 15 ఏళ్ల నుండి నేను కెమెరా ముందే నటిస్తూ ఉన్నాను. నా లైఫ్ లో ఎక్కువ భాగం కెమెరా ఉందే ఉన్నాను. ఈ విషయం అందరికీ తెలుసు. ఇందులో దాచడానికి కూడా ఏమీ లేదు. ముఖ్యంగా అప్పుడు ఎలా ఉన్నానో.. ఇప్పుడు కూడా అలాగే ఉన్నాను. మనిషి అన్నాక మార్పులు సహజం. ముఖ్యంగా ఆడవారిలో ప్రతి ఐదేళ్లకు ఒకసారి మార్పులు వస్తాయి. అటు కోవిడ్ సమయంలో కూడా శారీరకంగా నేను దెబ్బ తిన్నాను. అప్పుడే వెయిట్ లాస్ కోసం ఎంతో కష్టపడ్డాను" అంటూ తెలిపి ఇంజక్షన్స్ తీసుకుంది అంటూ వస్తున్న వార్తలపై ఒక్కసారిగా క్లారిటీ ఇచ్చింది ఈ ముద్దుగుమ్మ. ఏది ఏమైనా తనపై వచ్చిన రూమర్స్ కి గట్టి కౌంటర్ ఇచ్చిందని చెప్పవచ్చు. తమన్నా విషయానికి వస్తే.. ప్రస్తుతం ఒకవైపు స్పెషల్ సాంగ్స్ చేస్తూనే.. మరొకవైపు ఫిమేల్ ఓరియంటెడ్ చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రస్తుతం ఈమె నటిస్తున్న చిత్రాల విషయానికి వస్తే.. హిందీలో ఓ రోమియో, రేంజర్, రాగిణి ఎంఎంఎస్ 3, వివాన్ వంటి చిత్రాలతో పాటు విశాల్, సుందర్ సీ కాంబోలో వస్తున్న ఒక సినిమాలో నటించబోతోంది. మొత్తానికి అయితే తమన్నా వరుస చిత్రాలతో బిజీగా మారిపోయిందని చెప్పవచ్చు.

# రివాల్వర్ రీటాగా వస్తోన్న కీర్తి సురేశ్

విభిన్న పాత్రలతో దూసుకుపోతున్న అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. ఈ సినిమాకు కె. చంద్రు దర్శకత్వం వహిస్తుండగా.. సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. కీర్తి సురేశ్ ఈ సినిమాలో 'రీటా' అనే సామాన్య మధ్యతరగతి యువతి పాత్రలో కనిపించనుంది. అనూహ్య పరిస్థితుల కారణంగా ఆమె తుపాకీ (రివాల్వర్) పట్టుకోవాల్సి వస్తుంది. ఆ తర్వాత ఆమె ఎలాంటి సాహసాలు, సవాళ్లు ఎదుర్కొంది అనేది ప్రధాన కథాంశం. ఇది కామెడీ అంశాలతో కూడిన పక్కా యాక్షన్ థ్రిల్లర్ చిత్రంగా రాబోతుంది.



# ఈ నెలాఖరులో స్పిరిట్ రెగ్యులర్ షూటింగ్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుంది. ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా అప్‌డేట్ అంటూ అనౌన్స్‌మెంట్‌ను వీడియోను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి దర్శకుడు సందీప్ రెడ్డి వంగ స్పందించాడు. ఈ సినిమా షూటింగ్‌ను నవంబర్ ఎండింగ్‌లో ప్రారంభించ బోతున్నట్లు సందీప్ రెడ్డి వెల్లడించాడు. నవంబర్ తర్వాత రెగ్యులర్ షూటింగ్ ఉండబోతుందని 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నమని సందీప్ తెలిపాడు. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి ప్రభాస్ తండ్రి పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను సందీప్ ఖండించాడు. ఇక ఈ చిత్రంలో యానిమల్ భామ తృప్తి డిమ్రీ కథానాయికగా నటించబోతుంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463